



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
డిసెంబరు 26, 2022

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## ఈరోజు రాష్ట్రానికి రాష్ట్రపతి

బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పకడ్బందీగా ఏర్పాట్లు

శీతాకాల విడిదికి అంతా సిద్ధం

బొల్లారంలో పకడ్బందీగా ఏర్పాట్లు

భద్రతా బలగాల ఆధీనంలోకి పరిసర ప్రాంతాలు

2లో

## ఫాసిస్టు పాలనపై కవులు గళమెత్తాలి



అడవికి గాయమైతే ఊరుకొనే సంస్కృతి తెలంగాణది కాదు

యురేనియం తవ్వకాలపై అసెంబ్లీలో తీర్మానం చేశాం

గోరటి వెంకన్న రచనాశైలి తెలంగాణకు ఆత్మ వంటిది

'వల్లంకి తాళం' చర్చాగోష్టిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2లో



2లో

## వణికిస్తున్న మంచుతుఫాన్

అమెరికాలో వేలాది విమానాలు రద్దు

పలు రహదారులు మూసివేత

క్రిస్మస్ వేడుకలకు ఆటంకం



## రంగారెడ్డి డిసిసి రేసులో దేప, మల్‌రెడ్డి?

### రేవంత్ కు సన్నితంగా ఇద్దరు

### ఇద్దరికీ పిసిసి కార్యవర్గంలో దక్కని చోటు

### దేపకి డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని పట్టుబడుతున్న మహేశ్వరం నేతలు

రంగారెడ్డి, వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి నియామకం పై సస్పెన్స్ కొనసాగుతోంది. డిసిసి అధ్యక్ష పదవి రేసులో ఎంతోమంది ఉన్నప్పటికీ, ప్రధానంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దేప భాస్కర్ రెడ్డి, మరొక నాయకుడు మల్ రెడ్డి రామ్ రెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కి సన్నిహిత నేతలే కావడం విశేషం. దేప భాస్కర్ రెడ్డి రానున్న ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ ను ఆశిస్తుండగా, మల్ రెడ్డి రామ్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గ టికెట్ ను కోసం పోటీ పడుతున్నారు. ఈ ఇద్దరిలో ఎవరికీ డి సి సి అధ్యక్ష పదవి దక్కిన రానున్న ఎన్నికల్లో వారికి ఎమ్మెల్యే టికెట్ దాదాపు కన్ఫామ్ అయినట్లేనని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరువురు నాయకులు కూడా తమ అంగ, ఆర్థిక బలాలను ఇప్పటికే పీసీసీ అధ్యక్షుడి సమక్షంలో ప్రదర్శించారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలి అంటే, స్థానిక నాయకుడైన దేప భాస్కర్ రెడ్డికి డిసిసి అధ్యక్ష పదవి అప్పగించాలని స్థానిక నేతలు కోరుతున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రానున్న ఎన్నికల్లో కూడా మహేశ్వరం నుంచి బరి లోకి దిగనున్నారు. ఈ నేపథ్యంలో, పార్టీ శ్రేణులను రానున్న ఎన్నికలకు సన్నద్ధం చేయాలంటే... స్థానిక నేతకు కీలక పదవి అప్పగించడం ద్వారా పార్టీ క్యాడర్లో నయా జోష్ నింప వచ్చునని అంటున్నారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ లో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎంపిక మరింత వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు




### మెదక్ సీఎస్ఐ చర్చిలో బిషప్ సాల్మన్‌రాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు

### వేడుకల్లో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు

### మెదక్‌లో పోలీసుల గట్టి బందోబస్తు

**ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిల్లో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. మెదక్‌లో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు, సంగారెడ్డిలో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.**

మెదక్ పట్టణంలోని సీఎసఐ చర్చికి జిల్లా నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. వేకువజామున 4:30 నిమిషాలకు బిషప్ సాల్మన్‌రాజ్ ఆధ్వర్యంలో వేడుకలు ప్రారంభమయ్యాయి. ముం దుగా మతపెద్దలు శిలువ ఆరాధన నిర్వహించారు. చర్చికి వచ్చిన భక్తులు శిలువ వద్ద కొబ్బరికాయలు కొట్టి కొవ్వొత్తులు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. చర్చి లోపల ప్రత్యేకంగా అలంకరించిన చర్చి ట్రీ, చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన శాంతాక్లాజ్ బెలూన్ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బయట ఉన్న భక్తుల కోసం ప్రత్యేక ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. వేడుకల్లో గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ, సీఎం రాజకీయ కార్యదర్శి సలహాదారు శేరి సుభాషరెడ్డి పాల్గొన్నారు. వీరికి ప్రెసిబిటరీ ఇన్‌చార్జి రాజు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఆశీర్వదించారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరా, బాంబు స్క్వాడ్‌లతో ప్రత్యేక నిఘాపెట్టారు. తప్పిపోయిన పిల్లల కోసం ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. తప్పిపోయిన కొందరు పిల్లలను తమ తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. తొలి ఆరాధనలో పాల్గొన్న బిషప్ సాల్మన్ రాజ్ మాట్లాడుతూ..క్రిస్మస్ అంటే లోకరక్షకుడి ఆగమనం, ఏసు జననం చారిత్రాత్మక సత్యమన్నారు. మరణించిన ప్రతి ఒక్కరి సమాధి మూయబడి ఉంటుందని, కానీ ఏసు సమాధి నేటికీ తెరిచి ఉంటుందన్నారు. ఆయనకు మరణం లేదని తెలిపారు. తప్పిపోయిన మన జీవితాలను సన్మార్గంలో నడపడానికి ఏసు వచ్చాడని ఆయన అభిప్రాయపడ్డారు. ఉదయం 11గంటలకు నిర్వహించిన రెండో ఆరాధనలో ప్రెసిబిటరీ ఇన్‌చార్జి రాజు దైవ సందేశమిస్తూ..ఏసు ప్రేమగల దేవుడన్నారు. ప్రపంచ మానవాళి కోసం తన రక్తాన్ని దారబోసారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏసు చూపిన బాటలో నడవాలని కోరారు. ఏసు త్యాగానికి ప్రతి రూపమని ప్రతి ఒక్కరూ ఏసు బాటలో నడవాలని, ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రైస్తవులు సైతం పోరాటం చేశారని ఆమె గుర్తుచేశారు. అనంతరం ఎమ్మెల్సీ శేరి సుభాషరెడ్డితో కలిసి చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ కట్ చేసి భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాగి అశోక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, కౌన్సిలర్ జయరాజ్, కృష్ణగౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఉమర్, యువ నేత జుబైర్ తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డిలోని రాక్ చర్చిలో..**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఆదివారం సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామశివారులోని రాక్ చర్చిలో పాస్టర్ ఏసు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్

(మిగతా 2వ పేజీలో)

## నిందితులను వదిలి నాపై కుట్రలా? ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

ఆర్థిక లావాదేవీలేవీ లేనప్పుడు ఈడీకి ఏం పని?

ఫిర్యాదుదారునే దోషిగా నిలబెట్టే కుతంత్రమిది

నందకుమార్‌తో నాపై తప్పుడు వివరాలు చెప్పించే యత్నం

వెనక్కి తగ్గను.. బీజేపీకి లొంగను

హైకోర్టులో తాడోపేడో తేల్చుకుంటా

దొంగే.. దొంగా దొంగా అని అరిచినట్లుగా బీజేపీ తీరు

27న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరవుతా

తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి స్పష్టీకరణ

2లో




## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో జరగని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణలో క్రిస్మస్ పండుగను అధికారంగా జరిపిస్తున్నారని అన్నారు. అనంతరం రాక్ చర్చి పాస్టర్ ఏసుపాల్ క్రీస్తు జీవిత చరిత్ర ఆయన బోధించిన సూక్తులను ప్రబోధించారు. అనంతరం సంగారెడ్డిలోని సీఎసఐ చర్చి, కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్‌హాల్‌లో, కొండాపూర్ మండలం మల్కాపూర్‌లోని సీయును చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

### దేశంలో ఎక్కడా లేని విధంగా క్రిస్మస్ పండుగ : మంత్రి హరీశ్‌రావు

సిద్ధిపేట కల్చరల్, డిసెంబరు 25: దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ కేసీఆర్ తెలంగాణలో అధికారికంగా క్రిస్మస్ పండుగను నిర్వహిస్తున్నారని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పేదలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి, పార్టీకి ఆత్మబంధువులని చెప్పారు. ఆదివారం సిద్ధిపేటలోని సీఎసఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్సీ ఫారుఖ్‌హుస్సేన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా రెండు రోజులు సెలవు ప్రకటించిన ప్రభుత్వం బీఆర్ఎస్సేనని చెప్పారు. దేశం భిన్నత్వంలో ఏకత్వమని, అన్నీ కులాలు, మతాలు కలిసి ఉన్న దేశమని తెలిపారు. పేద ప్రజలకు సహాయం చేయడం ప్రభుత్వాల విధి అన్నారు. సిద్ధిపేట సీఎసఐ చర్చి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉత్సవాలను జరుపుతున్న సందర్భంగా సంపూర్ణ సహకారం అందిస్తానని చెప్పారు.

## ఫాసిస్టు పాలనపై కవులు గళమెత్తాలి

**అడవికి గాయమైతే ఊరుకొనే సంస్కృతి తెలంగాణది కాదు**

**యురేనియం తవ్వకాలపై అసెంబ్లీలో తీర్మానం చేశాం**

**గోరటి వెంకన్న రచనాశైలి తెలంగాణకు ఆత్మ వంటిది**

**'వల్లంకి తాళం' చర్చాగోష్టిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

హైదరాబాద్ : దేశంలో ఫాసిస్టు వ్యవస్థ నడుస్తున్నదని, దీనిపై కవులు, కళాకారులు, రచయితలు గళమెత్తాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ కళాభారతి స్టేడియంలో జరుగుతున్న 36వ జాతీయ పుస్తక ప్రదర్శనను ఆదివారం కవిత సందర్శించారు. అనంతరం ఎమ్మెల్సీ గోరటి వెంకన్న రచించిన 'వల్లంకి తాళం' పుస్తకంపై చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నల్లమల అడవి, చెంచులు, ప్రకృతిని వల్లంకి తాళం అద్భుతంగా వర్ణించిందని కొనియాడారు. యురేనియం, వజ్రాల కోసం కేంద్రం అడవిని తవ్వే ప్రయత్నం చేస్తే, తెలంగాణ ఉద్యమ సమయంలో తాను, మరికొంతమందిమి అప్పుడు పెద్దఎత్తున ఆందోళన చేశామని, మైనింగ్ లీజును రద్దు చేసే వరకు పోరాటం చేశామని వివరించారు. తవ్వకాలు జరపకుండా అసెంబ్లీలో బీఆర్ఎస్ సర్కారు తీర్మానం చేసిందని గుర్తు చేశారు. అడవికి గాయమైతే ఊరుకొనే సంస్కృతి మనది కాదని తెలిపారు. వల్లంకి తాళంలోని కవితలను చాలాసార్లు చదివానని, ఆకుపచ్చని అడవిలో దొరికే అనేక పండ్ల ప్రస్తావనలు ఉన్నాయని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మాండలికంపై చర్చ జరిగిందని, అలాంటింది మాండలికాల్లో ఉప మాండలికంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి గోరటి వెంకన్న కవితలు రాయడం తనకు సంతోషాన్నిచ్చిందని వివరించారు. వెంకన్న రచనాశైలి అద్భుతంగా, తెలంగాణ ఆత్మను ఆవిష్కరిస్తుందని కొనియాడారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో యువ కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తే 2,500 మంది చిన్నారులు కవిత్వం రాశారని గుర్తుచేశారు.

### కేంద్ర సాహిత్య అకాడమీ తొలి తెలుగు అవార్డు తెలంగాణ బిడ్డకే

కేంద్ర సాహిత్య అకాడమీ తొలి తెలుగు అవార్డు తెలంగాణ బిడ్డకు 1955లో సురవరం ప్రతాపరెడ్డికే వచ్చిందని, ఆ పరంపర గోరటి వెంకన్న వరకు కొనసాగుతూ వస్తున్నదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. సురవరంతో పాటు సినారె, దాశరథి, ఎన్ గోపి, చేకూరి రామారావు, అంపశయ్య నవీన్, సామల సదాశివ, కాత్యాయని విద్మహే, నిఖిలేశ్వర్, గోరటి వెంకన్నకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు లభించాయని, ఇటువంటి మహానుభావులు, గొప్ప కవులున్న వారసత్వం తెలంగాణదని స్పష్టం చేశారు. 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'లో సురవరం ఆనాటి సామాజిక పరిస్థితులను విశ్లేషించారని, కాళోజీ ప్రజల గోసను తన గొడవగా చెప్పుకున్నారని వివరించారు. సినారె విశ్వమానవుల గురించి 'విశ్వంభర'లో వివరించారని, దాశరథి చాలా సంవేదనతో ఈ భూగోళం పుట్టాలంటే ఎన్ని సురగోళాలు రాలిపోయాయో.. ఇప్పటి మానవ రూపం జరగడానికి ఎంత పరిణామం చెందాల్సి వచ్చిందోనని చెప్పారని గుర్తుచేశారు. పనిలో నుంచి, శ్రమలో నుంచి వచ్చిన పదాలను మనం కాపాడుకున్నాం కాబట్టే తెలుగు భాషను ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ అని అంటారని చెప్పారు. తెలంగాణ యాసనే కాకుండా మహబూబ్‌నగర్ జిల్లాలో పుట్టిన పదాలను వల్లంకి తాళం పుస్తకంలో వెంకన్న వాడారని పేర్కొన్నారు.

## నిందితులను వదిలి నాపై కుట్రలా? ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 25 : కేసులు పెట్టినా, పదే పదే నోటీసులు ఇచ్చినా, చివరికి అరెస్ట్ చేసినా తాను బీజేపీకి లొంగేదిలేదని తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి స్పష్టంచేశారు. బీజేపీ కుట్రలపై పోరాటంలో వెనక్కి తగ్గదేలేదని ప్రకటించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఫిర్యాదుదారుడినైనా తనపైనే అక్రమంగా కేసు నమోదు చేయాలని చూస్తున్నారని, అయినా ఎవరి ఒత్తిళ్లకూ తాను లొంగబోనని చెప్పారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. బీజేపీ తీరు చూస్తుంటే, దొంగే.. దొంగా దొంగా అని అరిచినట్టుగా ఉందన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నిందితుడిగా ఉన్న నందకుమార్‌ను కస్టడీలోకి తీసుకోవాలని ఈడీ చూస్తున్నదని, తప్పుడు వివరాలు చెప్పించి, తనపై కేసు పెట్టాలని చూస్తున్నదని ఆయన ఆరోపించారు. ఆర్థిక లావాదేవీలేమీ జరగని ఈ కేసుతో ఈడీకి ఏం సంబంధమని రోహిత్‌రెడ్డి ప్రశ్నించారు. తనకు ఈడీ నోటీసులు ఇవ్వడంపై హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తానని వెల్లడించారు. తనకు, నందకుమార్‌కు మధ్య ఎలాంటి లావాదేవీలూ లేవని ఆయన స్పష్టంచేశారు. ఈ నెల 27న ఈడీ విచారణకు హాజరవుతానని తెలిపారు.

### సైనికుడిలా ఎదుర్కొంటా..

సీఎం కేసీఆర్ సారథ్యంలో సైనికుడిలా బీజేపీ కుట్రలను ఎదుర్కొంటానని, ఈ కేసు విషయంలో ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధమని రోహిత్‌రెడ్డి తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రభుత్వాన్ని పడగొట్టాలని బీజేపీ ప్రభుత్వం ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని చూసిందని, ఆ కుట్రను భగ్నం చేసినందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తనను భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఫిర్యాదుదారుడినైన తననే దోషిగా నిలబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. తనకే ఈడీ నోటీసులు రావడం, విచారణ పేరుతో పిలువడంపై ఆయన విస్మయం వ్యక్తంచేశారు. ఎంత భయపెట్టాలని చూసి నా, మానసికంగా ఒత్తిళ్లకు గురి చేసినా, వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూసినా తాను లొంగబోనని స్పష్టంచేశారు. బీజేపీ కుట్రలను తిప్పుకొడుతానని అన్నారు. బీజేపీ తన చేతుల్లోని ఈడీ, సీబీఐ, ఐటీలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయిస్తున్నదని ఆరోపించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసుతో సంబంధం లేకున్నా అభిషేక్‌ను విచారణకు పిలిచారని రోహిత్‌రెడ్డి విమర్శించారు. ఇది బీఆర్ఎస్ సమస్య కాదని, తెలంగాణ ప్రజల సమస్య అని చెప్పారు. తాను దర్యాప్తు సంస్థలకు సహకరించి విచారణకు హాజరవుతున్నానని, కానీ బీజేపీ నేతలు బీఎల్ సంతోష్, ఇతర నాయకులు తుషార్, జగ్గు స్వామి స్టేలు ఎందుకు తెచ్చుకుంటున్నారని రోహిత్‌రెడ్డి నిలదీశారు. వారు తప్పు చేయకుంటే విచారణకు ఎందుకు హాజరుకావడంలేదని ప్రశ్నించారు. అయినా కూడా ఈ కేసులో వారు తప్పించుకోలేరన్నారు. తాను కేసు విచారణకు సంపూర్ణంగా సహకరిస్తానని అన్నారు.

# ఈరోజు రాష్ట్రానికి రాష్ట్రపతి

**బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పకడ్బందీగా ఏర్పాట్లు**

**శీతాకాల విడిదికి అంతా సిద్ధం**

**బొల్లారంలో పకడ్బందీగా ఏర్పాట్లు**

**భద్రతా బలగాల ఆధీనంలోకి పరిసర ప్రాంతాలు**



రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము తన శీతాకాల విడిది కార్యక్రమంలో భాగంగా సోమవారం హైదరాబాద్ రానున్నారు. ముర్ము ఈ నెల 26 నుంచి 30 వరకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో విడిది చేస్తారు. ఈ సందర్భంగా ఆమె పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. దీంతో రాష్ట్రపతి నిలయం, పరిసర ప్రాంతాలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఆ పరిసరాల్లో నాలుగంచెల భద్రత ఏర్పాటు చేశారు. ఇప్పటికే భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. పోలీసు, ఆర్మీ, రెవెన్యూ, కంటోన్మెంట్ పబ్లిక్ వర్క్స్‌డిపార్టుమెంట్ విభాగాలు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశాయి. భద్రతా దళాలు ఇప్పటికే రెండు పర్యాయాలు ఈ ప్రాంతంలో రూట్ కాన్వాయ్ రిహార్సల్స్ నిర్వహించాయి.

### సాయంత్రం త్రివిధ దళాల వందనం

హకీంపేటలో సోమవారం సాయంత్రం 4.30 గంటలకు ముర్ము చేరుకోగానే ఆమెకు త్రివిధ దళాలు గౌరవ వందనం చేస్తాయి. అనంతరం ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేయడం, స్వాగతం పలకడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు అతి ముఖ్యులైన కొద్ది మందిని మాత్రమే ఈ కార్యక్రమానికి అనుమతించాలని అధికారులు నిర్ణయించారు. అలాగే హకీంపేట ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతితో పాటు మరికొందరు వీఐపీలు రానున్నారు. దీంతో అక్కడ రాష్ట్రపతి వారితో సంభాషించేందుకు కొంత సమయం కేటాయించనున్నందున ఎయిర్‌పోర్టు ఆవరణలో టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేశారు. కాగా, ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఇప్పటికే రాష్ట్రపతి నిలయం పరిసరాలను తమ ఆధీనంలోకి తీసుకుంది. అలాగే ఈ ప్రాంతంలో నిషేధాజ్ఞలు జారీ చేశారు. ఇక ప్రత్యేక పాస్‌లు పొందిన సందర్శకులనే రాష్ట్రపతి నిలయం లోపలకు అనుమతించనున్నారు. ఇక ముర్ము రాక నేపథ్యంలో బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి రంగులువేశారు. నిలయం ఆవరణలోని ఉద్యానవనాలను అందంగా తీర్చిదిద్దారు. తాగునీటి సదుపాయాన్ని మెరుగుపరిచారు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసిన అధికారులు.. నిలయంలో పాములు ప్రవేశించకుండా ప్రత్యేక సిబ్బందిని ఉంచారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీశ్, ప్రొటోకాల్ అడిషనల్ సెక్రటరీ అరవింద్ సింగ్, సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి నరేంద్ర వర్మ, వింగ్ కమాండర్ చౌధురి, ఎయిర్‌పోర్టు ప్రొటోకాల్ అసిస్టెంట్ సెక్రటరీ శశిధర్‌రెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

### శంషాబాద్ నుంచి నేరుగా శ్రీశైలానికి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదిలో భాగంగా సోమవారం ప్రత్యేక విమానంలో ఉదయం 10.10 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారని భద్రతా వర్గాలు వెల్లడించాయి. అక్కడి నుంచి ఆమె స్పెషల్ చాపర్‌లో శ్రీశైలం ఆలయానికి వెళ్లి మల్లికార్జుస్వామిని దర్శించుకుంటారు. అక్కడి నుంచి తిరిగి నేరుగా 4.30 గంటలకు హకీంపేట్‌ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ రాష్ట్రపతికి అధికారిక లాంఛనాలతో స్వాగతం పలుకుతారు. అక్కడి నుంచి ఆమె నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకుంటారు.

# క్రిస్మస్ వేడుకలకు పటిష్టమైన భద్రత బందోబస్త్

**క్రిస్మస్ జాతర పై సి.సి. కెమెరాల, డ్రోన్ కెమెరా ద్వారా నిఘా**

**జిల్లా ఎస్.పి.రోహిణి ప్రియదర్శిని**







మెదక్ డిసెంబర్ జనంతోడు ప్రతినిధి మెదక్ పట్టణంలో గల ప్రపంచ ప్రసిద్ధి సి.ఎస్.ఐ. చర్చ్ లో క్రిస్మస్ వేడుకల సందర్భంగా భారీ బందోబస్త్ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్.పి.రోహిణి ప్రియదర్శిని అన్నారు. జిల్లా ఎస్.పి.రోహిణి ప్రియదర్శిని పర్యవేక్షణలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ..ఆసియాలోనే అతి పెద్ద చర్చి మెదక్ లో ఉందని, చర్చిని చూసేందుకు, ఇక్కడ ప్రార్థనలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సందర్శించడం జరుగుతుందని, కావున ఈ జాతరలో భక్తులకు ఆటంకం కలుగకుండా, వాహనాల పార్కింగ్ గురించి, ట్రాఫిక్ నియంత్రణ గురించి పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 4 సెక్టార్ లను ఏర్పాటు చేసి జిల్లా ఎస్.పి. పర్యవేక్షణలో అదనపు ఎస్.పి, ముగ్గురు డి.ఎస్.పి.లు, 13 మంది సి.ఐ.ఆర్.ఐ.లు, 49 మంది ఎస్.ఐ.ఆర్.ఎస్.ఐ.లు, ఎ.ఎస్.ఐ. హెడ్ కానిస్టేబుల్ లు 117 మంది, కానిస్టేబుల్ లు 185 మంది, మహిళా సిబ్బంది 54 మంది, హోం గార్డులు 74 మంది, 8 అక్సెస్ కంట్రోల్ టీంలు, 4 డే బైనాకులర్ టీంలు, 2 రోప్ పార్టీలు, స్పెషల్ పార్టీలు, క్రైమ్ టీమ్,షీ టీమ్స్, ఎ.ఆర్. సిబ్బంది, కలిపి మొత్తం దాదాపు 500 మందితో పటిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతర బందోబస్త్ ను కమాండ్ కంట్రోల్ సి.సి. కెమెరాల, డ్రోన్ కెమెరా ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు.అలాగే జాతరకు వచ్చే భక్తులు తమ యొక్క వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాల్లోనే తమ వాహనాలను నిలుపుకోవాలని తెలిపినారు.అదేవిధంగా తమ వెంట తీసుకోని వచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులను నమ్మి తమ యొక్క వస్తువులను ఇవ్వరాదని అన్నారు. జాతరలో ఎవరైనా చిన్న పిల్లలు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలిస్ కంట్రోల్ రూమ్ లో వారి వివరాలు తెలిపాలని, అనుమానితంగా వుండే వస్తువులు, వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో కనిపిస్తే వెంటనే పోలిస్ కంట్రోల్ రూమ్ లో తెలపాలని అన్నారు. జాతరలో భద్రతలో భాగంగా బి.డి.టీం, డాగ్ స్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగినదని, భద్రతలో విషయంలో ఎలాంటి రాజీపడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, అలాగే భద్రత విషయంలో ప్రజలు పోలిసు వారికి సహకరించాలని కోరారు.క్రిస్మస్ వేడుకలకు చర్చి సందర్శించే భక్తులు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని, సామాజిక దూరం పాటించాలని,ఈ సందర్భాగా జిల్లా ప్రజలకు ఎస్.పి. క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. అదేవిధంగా సిబ్బంది కూడా సామాజిక దూరం పాటిస్తూ ప్రతి ఒక్కరూ మాస్కులను తప్పనిసరిగా దరించాలని సూచించారు. ఈ సంధర్భంగా బందోబస్తే కు వచ్చిన సిబ్బందికి డ్యూటి లు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు యెస్.పి.బి.బాలస్వామి,మెదక్ డి.ఎస్.పి. సైదులు, తూప్రాన్ డి.యెస్.పి.యాదగిరి రెడ్డి ఏ.ఆర్. డి.ఎస్.పి. శ్రీనివాస్, మెదక్, తూప్రాన్ సబ్ డివిజన్ల సి.ఐ., ఎస్.లు, మెదక్ జిల్లా ఏ.ఆర్. సిబ్బంది, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల సిబ్బంది ఉన్నారు...

# ఆ కార్లదే ఇక భవిష్యత్.. వచ్చే ఏడాది పెరగనున్న సేల్స్.. ఇదీ మారుతి అంచనా



దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల పరిధిలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్నది. ఈ పరిస్థితుల్లో భవిష్యత్‌లో %--%ఆటో గేర్ షిఫ్ట్ (ఏజీఎస్)%--% మోడల్ కార్లకు గిరాకీ పెరుగనున్నదని మారుతి సుజుకి (%మ్ఖితీబ్ఱ ాబఓబనెఱ%) అంచనా వేసింది. వచ్చే ఏడాది (2023)లో ఆటో గేర్ షిఫ్ట్ మోడల్ కార్ల సేల్స్ భారీగా పెరుగుతాయని భావిస్తున్నట్లు సంస్థ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ శశాంక్ శ్రీవాత్సవ తెలిపారు. తొలిసారి 2013-14లో సెలెరియో మోడల్ కారులో తొలుత ఏజీఎస్ వ్యవస్థను ప్రారంభించిన మారుతి సుజుకి.. ఇప్పుడు తొమ్మిది మోడల్ కార్లలో ఈ సిస్టమ్ అమల్లోకి తెచ్చింది.ఏజీఎస్ సిస్టమ్ వల్ల డ్రైవర్‌గా గేర్ మార్చాలంటే క్లచ్ నొక్కి బ్రేక్ వేయనవసరం లేదు. అవసరాన్ని బట్టి ఆటోమేటిక్ గేర్ మారుతూ ఉంటుంది. ఇప్పటి వరకు మారుతి సుజుకి ఏజీఎస్‌తో కూడిన 7.74 లక్షల కార్లు విక్రయించింది. %--%మేం ఏజీఎస్ వ్యవస్థను ప్రవేశ పెట్టిన వివిధ మోడల్ కార్లకు విస్తరించాం. ప్రత్యేకించి పట్టణాలు, నగరాల్లో ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్నా కొద్దీ తేలిగ్గా డ్రైవింగ్ చేయడానికి ఏజీఎస్ వ్యవస్థ గల కార్లు ఉపయుక్తంగా ఉంటుంది. కార్లలో ఏజీఎస్ వ్యవస్థను టెక్నాలజీ మరింత ముందుకు తీసుకెళుతుంది%--% శశాంక్ శ్రీవాత్సవ తెలిపారు. సెలేరియోతో ఏజీఎస్ సిస్టమ్‌ను ప్రారంభించిన మారుతి సుజుకి.. ఇప్పుడు ఆల్టో కే-10, వ్యాగనార్, డిజైర్, ఇగ్నిస్, బ్రెజా, స్విఫ్ట్, ఎస్-ప్రెస్సో, బాలెనో మోడల్ కార్లకూ విస్తరించింది.మారుతి సుజుకి విక్రయిస్తున్న కార్లలో వాటి మోడల్ ఆధారంగా 12-23 శాతం మధ్య ఏజీఎస్ యూనిట్లు అమ్ముడవుతున్నాయని శశాంక్ శ్రీవాత్సవ తెలిపారు. గరిష్టంగా సెలేరియోలో రెండు లక్షల యూనిట్లు ఏజీఎస్ యూనిట్లు విక్రయించామన్నారు. తర్వాతి స్థానంలో వ్యాగనార్ 1.39 లక్షలు, స్విఫ్ట్ 1.24 లక్షలు, డిజైర్ 1.01 లక్షలు, ఆల్టో కే-10 మోడల్ 68 వేలు, ఇగ్నిస్ 49 వేలు, బ్రెజా 39 వేలు, బాలెనో 20 వేల ఏజీఎస్ యూనిట్లు విక్రయించామని చెప్పారు. మొత్తం వివిధ మోడల్ కార్లలో ఏజీఎస్ వ్యవస్థ గల 7.74 లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయన్నారు.ఏజీఎస్ టెక్నాలజీకి గిరాకీ పెరుగడానికి తక్కువ ఖర్చు ఉండటం వల్లేనని శశాంక్ శ్రీవాత్సవ చెప్పారు. ఎంట్రీ లెవల్ కారు మోడళ్లలో సాధారణ ట్రాన్స్‌మిషన్ లేదా ఏజీఎస్ వేరియంట్ కార్లలో తేడా కేవలం రూ.50 వేలు మాత్రమేనని అన్నారు. పవర్ స్టీరింగ్ ముందుగా ప్రీమియం ఫీచర్‌గా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. కస్టమర్లు ఎక్కువ ధర చెల్లించడానికి మొగ్గు చూపుతుండటంతో అన్ని మోడల్ కార్లలో ఏజీఎస్ సిస్టమ్ స్టాండర్డ్‌గా పరిగణిస్తున్నారన్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ పవర్ స్టీరింగ్‌కు మొగ్గుచూపుతున్నారని శశాంక్ శ్రీవాత్సవ తెలిపారు.



## లివింగ్‌గాడ్ ఫెలోషిప్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆమనగల్ వార్త మిర్రర్ డిసెంబర్ 25 : ఆమనగల్లు మండలంలో లివింగ్ గాడ్ ఫెలోషిప్ చర్చిలో చర్చి ఫాదర్ జాన్ సన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకల్ని జరిపారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యేసుక్రీస్తును ఎంతగానో ఆరాధించారు చిన్నారుల నృత్యాలు ప్రజలను ఆటపాటలతో ఆకర్షించారు క్రైస్తవులు ఎంతో గ్రాండ్ గా సెలబ్రేషన్ చేసుకునే పండుగ క్రిస్మస్ అని పాస్టర్ జాన్ సన్ మాట్లాడుతూ క్రీస్తు జన్మ ఈ లోకానికి శాంతి సందేహాన్ని తెచ్చిందని తెలియజేశారు అనంతరం మందిరంలో క్యాండిల్ లైటింగ్ కేక్ కటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రెవ వి జాన్ సన్ ఏలిసా డేవిడ్స్ రత్నం జయరాజ్ అహరోన్ రాములు ప్రవీణ్ ఇమాన్యుల్ మహేష్ మరియు తదితరులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు



## కంచర్ల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ

### భువనగిరి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి పట్టణ కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని భువనగిరి బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాజ్పూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య ఎంపిటిసి రాసాల ఐలేష్ యాదవ్ జడ్పిటిసి అనురాధ. టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు



## కొలనుపాక గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్తమిర్రర్ : ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని మోరియా ప్రార్థన మందిరం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చినటువంటి బీర్ల అయిలయ్య గారికి క్రిస్టియన్ సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీర్ల అయిలయ్య చర్చిలో ఉన్నటువంటి పాస్టర్లకు క్రిస్టియన్స్ సోదరులకు శాలువా కప్పి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. బీర్ల అయిలయ్య కి క్రిస్టియన్ సోదరులు శాలువా కప్పి ధన్యవాదాలు తెలుపుతూ ఏసుప్రభువు ఆశీర్వాదాలు అందజేశారు.



## ఆమనగల్ మున్సిపాలిటీ అభివృద్ధి నీ ఓర్వలేని బి జే పీ

### ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ మాట్లాడుతూ బి జే పీ నాయకులు అమనగల్ అభివృద్ధి నీ ఓర్వలేక ఇలాటి తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుడు దారిలో నడిపించాలని చూస్తున్నారు అని ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ అన్నారు మన ప్రియతమ నాయకుడు కల్వకుర్తి ముద్దు బిడ్డ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేస్తున్న అమనగల్ మున్సిపాలిటీలో కోటి రూపాయల నిధులతో మోడల్ గ్రంధాలయ భవనం నిర్మాణం శర వేగంగా జరుగుతుంది. అది మీ కండ్లకు కనిపిస్తలేదా? రూ.4కోట్ల .50 లక్షలతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కనిపిస్తలేదా? ఆమనగల్ మండలానికి చిరకాల కోరిక అయినా ప్రభుత్వ జూనియర్ కళాశాల సొంత భవన నిర్మాణం పనులు జరుగుతుంటే అది కనిపిస్తలేద టియుఎఫ్ఐడిసి నుండి 15 కోట్ల రూపాయలు మున్సిపాలిటీకి విడుదల అయింది నిజం కాదా ఆమనగల్ ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చిన ఘనత మా బీఆర్ఎస్ ప్రభుత్వనిది అన్ని పేర్కొన్నారు ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. మాజీ వార్డు మెంబర్ వస్పుల సాయిలు. ఏ ఏం సి డైరెక్టర్ రమేష్ నాయక్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జైరామ్ నాయక్,వెంకటయ్య, భీమయ్య, విటాయిపల్లి రమేష్. పూసలా భాస్కర్, వడ్డే వెంకటేష్,జంతుక అల్లాజీ,కిరణ్, రమేష్,నరేందర్ నాయక్,కొమ్ము ప్రసాద్, వస్పుల రంజిత్ కుమార్. కంబాల పల్లి అల్లాజీ, రాములు, రాము, మహేష్,రాజు. జంతుక గిరి తదితరులు పాల్గొన్నారు

# తెలకపల్లి మండల కేంద్రంలో ఘనంగా క్రీస్తు జన్మదిన వేడుకలు





తెలకపల్లి మండలకేంద్రంలోని స్థానిక (సీ. జీ యం ).చర్చి లో క్రిస్మస్ పండగ సందర్భంగా క్రైస్తవులను ఉద్దేశించి పాస్టర్ గోవర్ధన్ గారు ప్రసంగించారు యేసు క్రీస్తు మానవాళికి తన ప్రాణాన్ని అర్పించి తిరిగి సజీవునిగా లేచిన దేవుడని ఆయన పుట్టుక ప్రపంచం మొత్తం వేడుకలు జరుపుకుంటారని క్రీస్తు చూపించిన ప్రేమ బాటలో అందరూ నడవాలని ప్రసంగించారు చిన్నపిల్లలలు యేసు పుట్టుకలోని పరమార్థాన్ని డాన్స్ ద్వారా తెలియజేసారు అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి జి గోవర్ధన్ మరియు సంఘ సభ్యులు రెడ్డపాకుల బాబు కొమ్ము .అనిల్ కుమార్ బీమ్ పాగా మల్లేష్ . పరమేష్ స్టీవెన్. బెంజమిన్ జోసెఫ్ సత్యం. ఏలిషా .ప్రశాంత్ ఇమ్మానుయేల్ .శ్రీను. భరత్ కాంతు .మరియు సంఘ సబ్యూలు పాల్గొన్నారు , బీఎస్పీ నాయకులు కొత్తపల్లి రవికుమార్ మరియు మండల అధ్యక్షుడు ఆర్ శివ శంకర్ తదితరులు పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు అలాగే. బేతేస్తా ప్రార్థన మందిరములో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు పాస్టర్ మార్టిన్ మరియు సంఘ సబ్యూలు పాల్గొన్నారు . హస్ ఆఫ్ ప్రేర్ చర్చ్ తెలకపల్లి లో కూడా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు పాస్టర్ నరమ్మ మరియు సంఘ సబ్యూలు పాల్గొన్నారు

## ఈనెల 27వ తేదీన ఎన్.ఎస్.యూ.ఐ లో చేరనున్న బీసీ నేత పోలేపల్లి ప్రశాంత్

### నారాయణగూడ నుండి గాంధీభవన్ వరకు బైక్ ర్యాలీ



వార్త మిర్రర్, కల్వకుర్తి : బీసీ విద్యార్థుల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర ఎడ్యుకేషన్ మాజీ బోర్డు మెంబర్, బిసి యువ నాయకుడు పోలేపల్లి ప్రశాంత్ ఎన్.ఎస యు .ఐ లో చేరేందుకు రంగం సిద్ధమైంది. ఈనెల 27వ తేదీన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ సమక్షంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తల తో కలిసి ఆయన ఎన్ఎస్ యు ఐ కండువా కప్పుకొనున్నారు. గత కొన్ని రోజుల క్రితం ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్య క్షుడు బల్మూర్ వెంకట్ ను బిసి నేత ప్రశాంత్ మర్యాదపూర్వకంగా కలిసిన విషయం విధితమే. అయితే పెద్ద ఎత్తున పార్టీలో చెరిన అనంతరం ఈనెల 29వ తేదీన ఢిల్లీలోని పార్టీ ముఖ్యనేత రాహుల్ గాంధీని సైతం కలవనున్నారు. నారాయణగూడ ప్లైఓవర్ నుండి స్టార్ట్ అయ్యి గాంధీభవన్లో ముగుస్తుందని ఆయన తెలిపారు. యువత కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తోపాటు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.



## ముత్యాలమ్మకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ పండుగ సందర్భంగా ముత్యాలమ్మ తల్లి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య ఈ సందర్భంగా జై భీమ్ అసోషియేషన్ సభ్యులు బీర్ల అయిలయ్య గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ నరేందర్ గుప్తా, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడే నగేష్,ఎంపీటీసీ సోలిపురం మల్లా రెడ్డి, పాక్స్ డైరెక్టర్ తండ నర్సింహా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కట్టేకోల హన్మంతు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు , ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగ్గొజు నర్సింహా చారి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, ఎలగందుల శ్రీను,కొండపల్లి ముత్యాలు, చిత్తర్ల అనిల్, దిగ్గోజు భరత్, తదితరులు పాల్గొన్నారు

# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### చిగరింత పారిజాత నరసింహారెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : ఈ రోజు అల్మాస గూడ గ్రామం లోని శ్రీసాయి హెూమ్స్ పక్కన ఉన్న ఎం ఆర్ ఆర్ కాలని కి సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారం కోసం బాడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగరింత పారిజాత నరసింహా రెడ్డి వారి నివాసం వద్ద కలవటం జరిగింది. కాలనీ లో ముఖ్యంగా అంతర్గత రోడ్లు బాగా లేక వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని సిమెంట్ రోడ్లు వేయాలని అట్లాగే కాలనీ వాసు లు మీటింగ్ అవటానికి ఒక కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తగు చర్యలు తీసుకోవాలని మేయర్ పారిజాత నరసి ంహా రెడ్డి ని కాలనీ వాసుల తరపున కాలని వెల్ఫేర్ అసో సియేషన్ అధ్యక్షుడు నవారు మల్లారెడ్డి కోరటం జరిగింది. ఇందుకు మేయర్ పారిజాత సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిపాలన పరమైన చర్యలు తీసుకుని అంతర్గత రోడ్లు వేయిస్తామని కమ్యూనిటీ హాల్ నిర్మింప చేస్తామని కాలనీ వాసుల కి హామీ ఇవ్వటం జరిగింది. నవారు మల్లారెడ్డి తో పాటు కాలనీ వాసులు జగన్నాథం వెంకట్ రెడ్డి యాదగిరి రాజేష్ చారి శ్రీకర్ రవీందర్ మనోహర్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



## క్రిస్మస్ పర్వదినాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు

### తాజ్పూర్ బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : శాంతి, కరుణ, సహనం, ప్రేమ విలువలను ప్రపంచానికి చాటిన ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవ సహెూదరత్వానికి దోహదం చేశాయని అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని (డిసెంబర్ 25) పురస్కరించుకొని జిల్లా ప్రజలు ఘనంగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా ప్రతిని ధులు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను ఒక్క తాటిపై నడిపించడమే కేసీఆర్ లక్ష్యం అని అన్నారు తాజ్పూర్ టిఆర్ఎస్ అధ్యక్షులు ర్యాకెల శ్రీనివాస్

## అనాజ్ పూర్ క్రిస్మస్ వేడుకలలో చిలుక మధుసూధన్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని అనాజ్ పూర్ గ్రామం లోని గ్రేస్ చర్చి లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్ రెడ్డి పాల్గొనారు ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు మధుసూధన్ రెడ్డి ని ఘనంగా సత్కరంచారు ఈ కార్యక్రమంలో చర్చి పాథర్ జాన్ కుమార్ గోపాల్ రామారావు కిరణ్ తదితులు పాల్గొన్నారు




# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### చిగరింత పారిజాత నరసింహా రెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : ఈ రోజు అల్మాస గూడ గ్రామం లోని శ్రీసాయి హెూమ్స్ పక్కన ఉన్న ఎం ఆర్ ఆర్ కాలని కి సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారం కోసం బాడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగరింత పారిజాత నరసింహా రెడ్డి వారి నివాసం వద్ద కలవటం జరిగింది. కాలనీ లో ముఖ్యంగా అంతర్గత రోడ్లు బాగా లేక వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిమెంట్ రోడ్లు వేయాలని అట్లాగే కాలనీ వాసులు మీటింగ్ అవటానికి ఒక కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తగు చర్యలు తీసుకో వాలని మేయర్ పారిజాత నరసింహా రెడ్డి ని కాలనీ వాసుల తరపున కాలని వెల్ఫేర్ అసో సియేషన్ అధ్యక్షుడు నవారు మల్లారెడ్డి కోరటం జరిగింది.ఇందుకు మేయర్ పారిజాత సానుకూ లంగా స్పందించి త్వరలోనే పరిపాలన పరమైన చర్యలు తీసుకుని అంతర్గత రోడ్లు వేయి స్తామని కమ్యూనిటీ హాల్ నిర్మింప చేస్తామని కాలనీ వాసుల కి హామీ ఇవ్వటం జరిగింది. నవారు మల్లారెడ్డి తో పాటు కాలనీ వాసులు జగన్నాథం వెంకట్ రెడ్డి యాదగిరి రాజేష్ చారి శ్రీకర్ రవీందర్ మనోహర్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు





## కర్మాన్ ఘాట్ లో చిరాగ్ హెూటల్‌ను ప్రారంభించిన ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : ఎల్బీనగర్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ కర్మాన్ ఘాట్ లో చిరాగ్ హెూటల్ ను ప్రారంభించారు అందరూ మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన రుచికరమైన పదార్థాలతో ఆకర్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో హెూటల్ నిర్వాహకులు జె .శ్రీశైలం యాదవ్ గుండెగోని బాలా గౌడ్ మల్కాజ్ గిరి దయానంద్ బబ్బూరి ఆనంద్ గౌడ్, కోటగిరి శ్రీనివాస్ గౌడ్ బేరా బాలకిషన్ వీరాస్వామి గౌడ్ గుర్రం చంద్రశేఖర్ కబీర్ దాస్ వెంకటేశ్వర్ రెడ్డి సామ జయ శంకర్ గౌడ్ సంతోశ్ కురుమ రమేష్ పాల్గొన్నారు



## కృష్ణ త్రాగు మంచి నీరును మా కాలనీకి ఇవ్వండి

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామం లో గల కింగ్స్ వే కాలనీలో కృష్ణ వాటర్ ను అందించాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నాదర్గుల్ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి హనుమంత్ రెడ్డి జనరల్ సెక్రెటరీ కళ్లెం శ్రీరామ్ రెడ్డి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## మంచాలలో క్రికెట్ పోటీలు ప్రారంభం

### పోటీలు ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ

### రాష్ట్ర యువ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 25 : నియోజకవర్గం మంచాల మండల కేంద్రంలోని దండేటికార్ శర్వంజి గార్డెన్ ప్రక్కన మంచాల మండల యువజన విభాగం అధ్యక్షుడు వనపర్తి బద్రీనాథ్ గుప్తా నిర్వహించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంచాల మండల ప్రీమియర్ లీగ్ ను భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్రయువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ఆదివారం నాడు పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు వలన మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి అన్నారు. మనుషుల మధ్య స్నేహ భావాలు పెరుగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.




## కప్పపహాడ్ చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 25 : ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలు పురస్కరించుకుని ప్రధానగా ఉన్న రెండు చర్చి లో షిలోహు ప్రార్థనా మందిరం మరియు య.బి ఆరోన్ చర్చి గ్రాండ్ ఆధ్వర్యంలో వేరు వేరు గా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒకరు కులమత బేధాలు లేకుండా సోదర భావంతో కలిసిమెలిసి ఉండడం,అందరం గ్రామాభివృద్ధికి కృషి చేయాలని,యేసు దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆయన తెలిపారు.అనంతరం క్రిస్టియన్ సోదర సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమాలో చర్చి నిర్వాహకులు పాస్టర్ నక్క అనసుయ్య,పాస్టర్ యం విక్టర్ సానల్,జంగలి సిహెచ్ ప్రేమ్ దాస్, అడవయ్య, సిహెచ్ యాదయ్య, జంగలి దర్శన్, బి జంగయ్య,శ్రీనివాస్ గారు , బిక్షపతి,దాస్,యాదగిరి చారి, సిహెచ్ రఘు, ప్రశాంత్,యేసు పాదం,సురేష్, ప్రకాష్,జంగలి విష్ణు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బాలాపూర్ లో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బాలాపూర్ యువకులు. తెలంగాణ ప్రదేశ్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి సమక్షంలో టీఆర్ ఎస్ పార్టీ నుండి గూడూరు నాగరత్నం కిన్నెర అనిల్ గడ్డం చంద్రమోహన్ క్యారగారి శ్రీధర్ అధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో చేసినటువంటి అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్నటువంటి దుర్మార్గమైన పాలనకు వ్యతిరేకంగా యువకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మళ్ళీ ప్రజలకు మంచిరోజులు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజాల్ చైర్మన్ అనూరాధ రాంరెడ్డి కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి బండారి మనోహర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్ రెడ్డి మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఎస్సి సెల్ నాయకులు జంగయ్య యాదయ్య గౌడ్ గడ్డం చంద్రమోహన్ నాగరాజు జొన్నడ అశోక్ శ్రీను రాజు రమేష్ సామ అరుణ్ అఖిల్ చింటకుంట్ల రాజశేఖర్ సంతోష్ కిన్నెర సందీప్ కిన్నెర రమేష్ జె బాబురావు మాచెర్ల రాజు ఎర్ర గోపి దెబా సురేష్ కద్తల జగన్ జిల్లా నరేష్ ఆకు నాయక్ జిల్లా సాయికుమార్ చింటపట్ల మహేష్ క్యారగరి కిరణ్ వెంకటేష్ క్యరగరి అవినాష్ శ్రీరాములు లడ్డు అఖిల్ జాషు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీయోను గాస్పల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 25 : ప్రేమ, సహనం, క్షమాపణ ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి ,చెరుకూరి రాజు, సీయోను గాస్పల్ చర్చ్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఆదివారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగాపాస్టర్ ఇమ్మానియేల్ పీటర్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జన్మదినమును క్రిస్మస్ పండుగగా జరుపుకుంటున్న నేపథ్యంలో మానవుల పాపాలను కడిగి మానవులను నరకం నుండి తప్పించేందుకు, మానవ రూపంలో భూమి మీదకు వచ్చిన పరిశుద్ధుడు యేసు అని మనుషుల పాపాలను తన రక్తంతో కడిగాడు అన్నారు. ప్రేమ, సహనం, క్షమాపణ లను క్రీస్తు జీవితం మనకు నేర్పిందన్నారు.ఆయన బోధనలు ఆచరణీయం అని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకునే క్రీస్తు జన్మదిన వేడుకను క్రైస్తవులు అందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఏసుక్రీస్తు దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి కొంత అనారోగ్యంగా ఉన్నారని ప్రతి చర్చిలో ఆయన త్వరగా కోలుకొని ప్రజల్లోకి రావాలని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చెరుకూరి రాజు ఆధ్వర్యంలో జరిపించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోపాస్టర్ ఇమ్మానియేల్ పీటర్, డాక్టర్ రాంబాబు భూపాల్ రెడ్డి, క్రిస్టియన్స్ పాస్టర్లు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# బిలివర్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



వార్త మిర్రర్ , ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 25: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పాస్టర్ దంపతులు రోజా రమేష్ ఆహ్వానం మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, 8వ వార్డులో గల బిలివర్ చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలో ముఖ్యఅతిథిగా టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేసి, క్రైస్తవ మహిళలకు తన చేతుల మీదుగా నూతన వస్త్రాలు అందజేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ క్రీస్తు జన్మదినమును క్రిస్మస్ పండుగగా జరుపుకుంటున్న సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మానవుల పాపాలను కడిగి మానవులను నరకం నుండి తప్పించేందుకు, మానవ రూపంలో భూమి మీదకు వచ్చిన పరిశుద్ధుడు మనుషుల పాపాలను తన రక్తంతో కడిగాడు అన్నారు, ప్రేమ, సహనం, క్షమాపణ లను క్రీస్తు జీవితం మనకు నేర్పిందన్నారు.ఆయన బోధనలు ఆచరణీయం అని దండెం రాంరెడ్డి గారు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకునే క్రీస్తు జన్మదిన వేడుకను క్రైస్తవులు అందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఏసుక్రీస్తు దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని, మీరు నాపై చూపించే ఈ అభిమానం మరియు మీ సహకారం ఎప్పుడు ఇలానే ఉండాలని కోరుతూ, మీకు అన్నివిధాలుగా తోడుగా, అండగా ఉంటానని క్రైస్తవ సోదర సోదరీమణులకు తెలియజేశారు. పాస్టర్స్ సంఘం అబ్దుల్లాపూర్ మెట్ అధ్యక్షులు జయకుమార్ గారు, సుజతరాణి, మాజీ కౌన్సిలర్ చెరుకూరి రేణుక జగన్, సుధాకర్, పేతురు, జ్ఞానం , తాతారావు, బెనర్జీ , మరియమ్మ, శాంతమ్మ, అనసూయ, క్రైస్తవ సంఘ పెద్దలు, క్రైస్తవ సోదర సోదరీమణులు, పిల్లలు పాల్గొన్నారు.

# మనువాదాన్ని వ్యతిరేకిద్దాం భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



మిర్యాలగూడ వార్త మిర్రర్ : కులవివక్షవ్యతిరేక పోరాట సంఘం మిర్యాలగూడ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహం వద్ద మనుస్మృతి పత్రాలను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడా పరశురాములు మాట్లాడుతూ మనుధర్మ సిద్ధాంతం బ్రాహ్మణ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి దోపిడి వ్యవస్థ రక్షణకై పుట్టిందే అన్నారు. మెజార్టీ ప్రజలకు సహజ సిద్ధ వనరులను దూరం చేయడానికి తమ,కర్మ గ్రహచారం అని నమ్మించడానికి, ప్రపంచంలో మరెక్కడా లేని దుర్మార్గపు సిద్ధాంతం మన దేశాన్ని పట్టిపీడిస్తుందని,దాని దుష్ఫలితాలు నేటికీ అనేక అసమానతలకు మూలాలుగా కొనసాగుతున్నాయని అన్నారు. చదువు ,భూమి ,ఆభరణాలు ఆయుధాలు, అధికారాలు అన్ని కొద్దిమంది చేతుల్లో ఉంచి మెజార్టీ ప్రజలకు నిషేధించిన తప్పుడు మోసపూరిత సిద్ధాంతం మనస్మృతి అని, దాని వ్యతిరేకించకపోతే ఈ దేశ ప్రజలు వేల ఏళ్లుగా అనుభవిస్తున్న అన్ని రకాల వివక్షలు అసమానతలు దోపిడీ కి గురవుతారని, వంశపారపర్యంగా కొనసాగుతూ కొన్ని తరాలుగా కొందరు కోటీశ్వరులుగా కోట్లాదిమంది బికర్లు గా శాశ్వతంగా నిలబడుతుందని,భారతీయం మనువాదం రెండూ పరస్పర విరుద్ధ వాదనలని,ఒకటి అభివృద్ధి కొరకు అయితే మరొకటి అభివృద్ధి నిరోధకమయింది అని, పిడితుల కోసం ఒకటైతే బలిసిన జనాల కొరకు మరొకటిగా ఉందని, చదువు సంపదలో గౌరవాలు కొందరికేనంటుంది మనువాదం. ప్రగతి నిరోధంకి మనువాదమే సింబల్ గా ఉంటుందని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వాలు మళ్లీ పాత రోజులు తీసుకురావడానికి మనువాద సిద్ధాంతాన్ని ప్రజలపై రుద్దడానికి భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని అహర్నిశలు ప్రయత్నిస్తున్నారని, అటువంటి సిద్ధాంతాన్ని అంబేద్కర్ గారు ఆనాడే కాల్చివేశాడని, మళ్లీ అటువంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరు ప్రతిఘటించలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య జిల్లా నాయకులు బొంగరాల వెంకటయ్య కుమ్మరి, సైదులు వల్లపు దాస్ మల్సూర్ ,రెముడాల క్రాంతి రణదివే,ఆదిముళ్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## యాదవ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ వార్తమిర్రర్ : మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక శాసనసభ్యుల క్యాంప్ కార్యాలయంలో ఆదివారం డివిజన్ యాదవ సంఘం-2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మన గౌరవ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు . ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వేలిచేటి రామకృష్ణ, మిర్యాలగూడ డివిజన్ యాదవ సంఘం అధ్యక్షుడు చిమట ఎర్రయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీ, చిమట మదర్,అంజి యాదవ్, గౌరవ అధ్యక్షుడు చింతల చెరువు లింగయ్య యాదవ్, గుండె బోయిన నాగేశ్వరావు యాదవ్, చేగొండి అచ్చయ్య యాదవ్, జ్వాలా,బోర మారయ్య,,చందు యాదవ్, అజయ్ యాదవ్, చిమట శ్రీనివాస్ యాదవ్, ఉగ్గిడి జానయ్య, శ్రీ ను, యాదవ్, రాజు, పబ్బతి కోటయ్య యాదవ్,దారం శ్రీ ను , సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## గూడూరులో కాంగ్రెస్ పార్టీకి షాక్

### బిఅర్ఎస్ పార్టీలో భారీగా చేరిక

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం కాంగ్రెస్ బీజేపీ పార్టీల కు భారీ షాక్ తగిలింది గ్రామంలో ఉన్నటువంటి ముఖ్య నాయకులు కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర విద్యశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బి అర్ ఎస్ పార్టీలో చేరారు చేరిన వారిలో పలువురు నేతలు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహేందర్ రెడ్డి గూడూరు గ్రామం మాజీ సర్పంచ్ జంగయ్య శ్రీకాంత్ రెడ్డి మాజీ వార్డ్ సభ్యులు కార్యకర్తలు అందరితో కలిపి 100 మంది ఈరోజు మంత్రి సమక్షంలో బి అర్ ఎస్ పార్టీలో చేరారు నియోజకవర్గం మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో సాధ్యమవుతుందని భావించి నేడు బి అర్ ఎస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు కందుకూరు మండలం బి ఆర్ ఎస్ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ జిల్లా ప్రాదేశిక సభ్యుడు జంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీ నరసింహ రెడ్డి గూడూరు గ్రామ సర్పంచ్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి 5.00.016 రూపాయలను ప్రకటించిన జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 25 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ముఖ్య అథితిగా పాల్గొనడంతో ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం స్వాములతో కలిసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాన్ని ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులు కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోరారు. నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి తన వంతు బాధ్యతగా ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 500016 /- రూపాయలను విరాళంగా ప్రకటించారు. అదే క్రమంలో అయ్యప్ప భక్తులు వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. పూరి రమేష్, గణేష్, శివప్రసాద్, హబీబ్, వీరేష్ కుమార్ లు పాల్గొన్నారు



## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 25 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రార్ధన మందిరాల్లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సార్ ప్రార్థనలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, తిమ్మినోనిపల్లి గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ షానవాజ్ ఖాన్,సురేందర్ రెడ్డి,కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, హన్మనాయక్, ఎజాస్, గోరటి శ్రీనివాసులు, యువ నాయకులు దున్న సురేష్ తది తరులు పాల్గొన్నారు



## అంగరంగ వైభవంగా డాక్టర్.వై అనుప్ రావు మనమని జన్మదినవేడుకలు.

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 25 : కోరుట్ల పట్టణంలోని ప్రముఖ వైద్యులు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ వై అనుప్ రావు మనుమడు వివాన్ జన్మదిన వేడుకలు కావేరి గార్డెన్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్,జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, కోరుట్ల మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, మరియు వివిధ పార్టీల నాయకులు ప్రముఖులు వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించారు.





## బాలాపూర్‌లో ఘనంగా వాజ్ పేయ్ జయంతి వేడుకలు

### రాజకీయాలలో ఆజాతశత్రువు వాజ్ పేయ్

### బీజేపీ రాష్ట్ర నాయకుడు కొలన్ శంకర్ రెడ్డి

బాలాపూర్, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండల కేంద్రంలో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ 98వ జయంతి వేడుకలను బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జోరాల ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నియోజకవర్గ రాష్ట్ర నేత, మాజీ సింగల్ చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ విలువల కొరకు వాజ్ పేయి కృషి చేశారన్నారు.. రాజకీయాల్లో అజాతశత్రువు అని కొనియాడా రు. అగ్రదేశాల సరసన భారతదేశాన్ని నిలపడం కోసం సంక్షేమ పథకాలు తీసుకు వచ్చారని అన్నారు. , వాజ్పేయి కృషి వల్ల నేడు ప్రపంచ దేశాల సరసన భారత్ నిలిచిందని అన్నారు. బిజెపి సాధారణ కార్యకర్తలను రాష్ట్ర దేశ ఉన్నత స్థాయిలో నిలబెట్టిందని అన్నారు. కానీ ఈ రోజుల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ లో రాజకీయాలను కులం మతం వర్గాలుగా విభజించి నైతిక విలువలను తిలోదకాలు ఇస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా శ్రేణులు ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ , కార్యక్రమంలో బిజెపి జిల్లా రాష్ట్ర మున్సిపల్ నాయకులు గడ్డం వెంకటేష్, దొడ్డి శ్రీశైలం, నవారు శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుండె నాగార్జున, క్యారగారి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మీతో లక్ష రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ

**ఆడబిడ్డ పెళ్లికి ప్రభుత్వ సహాయం**

**మహిళా సంక్షేమానికి పాటుపడిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్**

**మహిళల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి**

**సర్కారు పేదింటి ఆడబిడ్డలను ఆదుకోలేదు**

**దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్**



దేవరకొండ డిసెంబర్ 25 వార్త మిర్రర్ : పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మీతో లక్ష రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందంపేట మండలానికి చెందిన 41మందికి రూ.41లక్షలు,నేరడుగొమ్ము మండలానికి చెందిన 16మందికి రూ.16లక్షల చెక్కులను,చీరలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......సీఎం కేసీఆర్ మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు అని ఆయన గుర్తు చేశారు.ఆడబిడ్డ పెళ్లికి సహాయం%ో%పుట్టిన బిడ్డ నుండి ఇంటికీ చేర్చేవరకు దేశంలో మహిళలకు ఎక్కడ లేని విధంగా తెలంగాణాలో పథకాలు అమలు అవుతున్నాయి అని ఆయన అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు.అభివృద్ధి లో, సంక్షేమంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ప్రభుత్వం చేసే ప్రతి సంక్షేమ ఫలం ప్రజలకు సమృద్ధిగా అందుతున్నాయని అని అన్నారు.పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లకు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం టిఆర్ఎస్ ఆయన అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని ఆయన అన్నారు. పుట్టుక నుండి వృద్ధాప్యం వరకు అనేక సంక్షేమ పథకాలను కెసిఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నామని ఆయన తెలిపారు.

మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని,మీ అందరి దీవెనలు కేసీఆర్ గారిపై బిఆరెస్ పార్టీపై ఉంచాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కేతవత్ బాలు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య,లోకసాని తిరపతయ్య,యసాని రాజవర్ధన్ రెడ్డి,దొందేటి మల్లా రెడ్డి,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,అరేకంటి రాములు,రామకృష్ణ యాదవ్,బషీర్,వాడిత్య బాలు,బాను,బోడ్డుపల్లి కృష్ణ,శంకర్ రావు,కొండల్ రెడ్డి,బోయపల్లి రాములు గౌడ్,వంకూనవత్ నాగు,తహసీల్దార్,తదితరులు పాల్గొన్నారు...

## బీసీ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఎన్.వి.టికి ఘనంగా సత్కారం

దేవరకొండ డిసెంబర్ 25 వార్త మిర్రర్ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి జాతీయ అవార్డు రావడాని పురస్కరించుకొని దేవరకొండ నియోజకవర్గ బీసీ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఎన్.వి.టి కి ఘనంగా సత్కా రించారు..స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో దేవరకొండ నియోజకవర్గం బీసీ సంఘం వారు అధ్యక్షుడు ఎన్.వి.టిని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సరికొండ రాజు ,కార్యవర్గ సభ్యులతో కలిసి, ఘనంగా సత్కరించారు.... అనంతరం వారు మాట్లాడుతూ, దేవరకొండ నియోజకవర్గం లో క్రీడాకారులను కళాకారులను ప్రోత్సహిస్తూ, వారికి చేతనైనంతవరకు ఆర్థిక సాయం అందిస్తూ, ముఖ్యంగా సమాజ సేవలో ముందు ఉంటూ, ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తున్న దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి అవార్డు రావడం గర్వించదగ్గ విషయమని ,సంతోషకరమైన విషయమని వారన్నారు, అలాగే ముందు ముందు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేపట్టే కార్యక్రమాలలో తమ వంతు సహాయం కూడా ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు , ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ బీసీ సంక్షేమ నాయకులు చొ ల్లేటి భాస్కరాచారి, ఎన్ ఎన్ చారి నేతల వెంకటేష్



యాదవ్ పల్స శ్రీనివాస్ బి సి టి యు నియోజకవర్గ అధ్యక్షులు పిల్లుట్ల చంద్రశేఖర్ ముదిరాజ్ సంఘ నాయకులు నాగయ్య శ్రీను ఆరెకటిక సంఘ నాయకులు సురేష్ ఆర్టీసీ నాయకులు టి.రాజేందర్ చారి, ఎండీ మిస్బావుద్దిన్,ఫయాజుద్దీన్, ఏ.వెంకటయ్య పాల్గొన్నారు.

## ఘనంగా భారత దేశ మాజీ ప్రధాని అటల్ బీహారి వాజపేయి 96 జయంతి

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 25 : కోరుట్ల పట్టణంలోని రాంనగర్ ఏరియాలో స్థానిక బీజేపీ కౌన్సిలర్ మడవేని నరేష్ ఏర్పాటు చేయించిన అటల్ జి విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు మొరపెల్లి సత్యనారాయణ మరియు బిజేపీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ %జీ చీ% వెంకట్ మాజీ జడ్పీటిసి సభ్యురాలు %జీ చీ% సునీత వెంకట్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వాజ్పేయి మాట్లాడిన అమూల్యమైన వాక్యాలను గుర్తు చేసుకుంటూ ఎన్నికల్లో గెలుస్తుంటాం ఉడుతుంటాం ఒక పార్టీ ప్రభుత్వంలోకి వస్తుంది పోతుంది కానీ మన దేశం శుబిక్షంగా ఉండాలి ఎన్ని కష్టాలు ఎదురైనా మన దేశం కోసం మనమందరం ఒకటిగా నిలవాలని అని అన్నారని అంతేకాకుండా పేద ప్రజలకు ఎన్నో గొప్ప పథకాలను పరిచారని బిజెపి నాయకులు, కార్యకర్తలు కూడా అతను చూపిన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిరుమల్ల ధనంజాయ్ బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సూదవేని మహేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు బింగి వెంకటేష్,బీజేవైమ్ జిల్లా కార్యదర్శి సడిగే మహేష్, మైనార్టీ మోక్ష .తహెర్ బీజేవైమ్ పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్ ఉపాధ్యక్షులు గోనెల రాజశేఖర్ ఉరుమల్ల నరేష్.కంతం



శ్రీను, ధమ్మా సంతోష్,తోట నరేష్, మహిళ మోర్చఉపాధ్యక్షురాలు మడవేని స్వప్న .గాలి లత ముత్యాల లత గాలి విజయ గోనెల మానస .తదితర బీజేపీ బీజేవైమ్ నాయకులు పాల్గొన్నారు.

# “బిఆర్ఎస్ పార్టీలో చేరికలు” తిరుగులేని శక్తిగా బిఆర్ఎస్

**-ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన ప్రతి కార్యకర్తకు అండగా తోడుగా**

**ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



దేవరకొండ డిసెంబర్ 25 వార్త మిర్రర్ : దేశంలోనే బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తి అవతరించిందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందంపేట మండలం ముదుదండ్ల గ్రామానికి చెందిన 50మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే. రవీంద్ర కుమార్ గారు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ సర్కార్ పాలన కొనసాగిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమం దేశమంతా అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారు అని అన్నారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ నిరంతరం అండగా తోడుగా ఉంటుందన్నారు. సర్కారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు.భారత దేశాన్ని 75 సంవత్సరాల్లో 70 ఏండ్లు కాంగ్రెస్, బిజెపి పార్టీలే పాలించాయి. ఈ రెండు పార్టీలు సమాఖ్య స్ఫూర్తిని కాపాడడంలోనూ, దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించడంలోనూ దారుణంగా విఫలమయ్యాయి అని ఆయన అన్నారు.దేశంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల 70 ఏండ్ల పాలన ఫలితంగా నేడు ప్రజలు కనీస వసతులలేమితో కటకటలాడుతున్నారు అని ఆయన అన్నారు.మంచినీరు, రహదారులు, విద్యుత్ లాంటి సౌకర్యాలు లేని గ్రామాలు, ఆవాస ప్రాంతాలు వేల సంఖ్యలో ఉన్నాయి. భారతదేశంతోపాటు, ఆ తర్వాత స్వతంత్రం పొందిన అనేక దేశాలు ఎంతో అభివృద్ధి చెందుతుండగా, భారతదేశంలో ఇంకా పేదరికం, నిరక్షరాస్యత, అనారోగ్యం, సామాజిక రుగ్మతలు కొనసాగుతున్నాయి అని ఆయన చెప్పారు.టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు రూపురేఖలు మారిపోయాయని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు యసాని రాజవర్ధన్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లా రెడ్డి,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,రమావత్ మోహన్ కృష్ణ,జక్కుల మున్నయ్య,రామకృష్ణ యాదవ్,కేతవత్ శంకర్ నాయక్,శంకర్ రావు,బోడ్డుపల్లి కృష్ణ,వాడిత్య బాలు,కొండల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బీహారీ వాజ్ పేయి జయంతి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ మండల ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో భారత మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పులా మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు చేసిన సేవలను కొనియాడారు ఆయన అదిగుజాడల్లో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జక్కలి విక్రమ్ యాదవ్,జిల్లా కార్యదర్శి సురపల్లి శివాజీ, మండల ప్రధాన కార్యదర్శి ఆత్కూరి గిరి,భాస్కర నర్సింహా,వంగరి రఘు,దాసోజ్ వెంకటాచారి,మొగుదల వెంకటేశం, శికిల మెట్ల వెంకటేశం,జవహర్,నాగరాజు, ఇంద్రసేనా రెడ్డి,ఎలిజల శ్రీను,ఉప్పల నాగరాజు తదితరులు పాల్గొన్నారు





# కరోనా మళ్ళీ ప్రబలుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## చిగురింత పారిజాత నరసింహారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ 17వ డివిజన్లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి. కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని వారు సైతం కుటుంబాన్ని సమాజాన్ని ముందుకు తీసుకుపోవడానికి కృషి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. కరోనా మళ్ళీ ప్రబలుతున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని మాస్కులు తప్పకుండా ధరించాలని ఆమె ప్రజలకు సూచించారు. రానున్న రోజుల్లో కరోనా ఉధృతి ముఖ్యంగా డిసెంబర్ జనవరి ఫిబ్రవరి నెలలో తీవ్రంగా ఉంటున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించి వీలైతే బూస్టర్ డోస్ చేసుకోవాలని అన్నారు. ఈ సదుపాయాన్ని సుమారు150 వినియోగించుకున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ చైర్మన్ అనురాధ రామిరెడ్డి డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి బండారి మనోహర్ బాలు నాయక్ నాయకులు ఎర్రజైహింద్ సుధాకర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీలో క్రీస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ కలిసి కేసీఆర్ ప్రభుత్వ క్రిస్మస్ కిట్లు అందించి శుభాకాంక్షలు తెలియచేసారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాదమ్మ వెంకటయ్య, సోనీ జైరామ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు. మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల రాములు,దుడ్డు ఆంజనేయులు,నరేందర్ నాయక్, పూసలి భాస్కర్, వీటయిపల్లి రమేష్ ,కొమ్ము ప్రసాద్, కిరణ్, శ్రావణ్ ,అల్లజి, గిరి, పురుషోత్తం, రాములు మరియు క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు



# క్రిస్మస్ సందర్భంగా డాన్స్ మాస్టర్ ని సన్మానించిన అమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ క్రిస్టమస్ సందర్భంగా ఆమనగలకు చెందిన డాన్స్ మాస్టర్ ప్రభు శంకర్ ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. సోనీ జయరాం. రూపం వెంకటరెడ్డి. భీమయ్య. విటాయిపల్లి రమేష్. జంతుక కిరణ్. కొమ్ము ప్రసాద్. క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ మహేష్. నరేందర్ నాయక్. కంబాలపల్లి అల్లజి. రాములు. రాజు. మహేష్. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# క్రీస్మస్ వేడుకలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 25 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీలో క్రీస్మస్ వేడుకలో పాల్గొని, కానుకలు అందజేసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో కూన స్కైలాబ్,ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, తలకొండ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దేరంగుల శివ,చలిచీమల సతీష్,సుమన్ నాయక్,గుజ్జరిగోపి,శ్యామ్,రాఘవేందర్,జూపల్లి మల్లేష్, కిరణ్, మల్లేష్ యాదవ్,పాస్టర్ ఆనంద్,తదితరులు పాల్గొన్నారు

# పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి



తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల్ చుక్కాపూర్ గ్రామపంచాయతీ చెందిన వంగూరి యాదమ్మ ఈరోజు ఉదయం 11 గంటలకు పరమపదించిన విషయం తెలుసుకొని వారి పారిదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి కాగుల శేఖర్, దశరథం, చెన్నయ్య యాదయ్య, శ్రీధర్ రెడ్డి, రంగారెడ్డి, మల్లేష్, శివుడు,సంతోష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే భాస్కరరావు



మిర్యాలగూడ వార్త మిర్రర్ : క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మిర్యాలగూడ నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులకు శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురష్కరించుకొని పట్టణములోని వినోభా నగర్ జియో మార్గం చర్చి, రెండవ వార్డులోని బాపిస్ట్ చర్చ్ లలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారు ముఖ్యాతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ఏసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయం అని విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ,సహనం, కరుణ పూర్వక అనుబంధాలను మేలుకొలుపుతూ ఏసు బోధనలను ఆదరించే సందర్భం అని ధర్మం, విశ్వాసపూరితమైన గమనానికి ఏసుక్రీస్తు జీవనం మనందరికీ ప్రేరణనిస్తుందని , క్రైస్తవ సోదర,సోదరీమణులలో శాంతి, సామరస్యం విరాజిల్లాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. క్రైస్తవులంతా భక్తి, శ్రద్ధలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని క్రైస్తవ సోదర, సోదరీమణులను కోరారు. మరొక్కసారి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదర,సోదరీమణులకు దుస్తులు పంపిణి చేసారు. కార్యక్రమములో పత్తిపాటి నవాబ్, బల్లెం అయోధ్య, జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ మదార్ బాబా, ఫాస్టర్ రోజా రమణి, ఆనంద్, రామయ్య, ముండ్లగిరి కాంతయ్య, శ్యాం, సైదులు, ఈర్మియా తదితరులు పాల్గొన్నారు.

# నేడు యాదాద్రిలో జరిగే టీయూడబ్ల్యూజే ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

## రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్



వార్త మిర్రర్, మల్కాజ్గిరి : యాదగిరిగుట్టలో నేడు జరగబోయే టీయూడబ్ల్యూజే(హెచ్–143)ఉమ్మడి నల్గొండ జిల్లా మహాసభలకు జిల్లాలోని జర్నలిస్టులంతా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే(హెచ్ 143) ఆహ్వాన సంఘం కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాలోని భువనగిరి, బీబీనగర్, భూధాన్ పోచంపల్లి, చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట, అడ్డగూడూరు, మోత్కురు, ఆత్మకూరు, గుండాల మండలాల్లో తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తూనే,ప్రస్తుతం నెలకొన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘ నాయకత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రూ.100 కోట్ల నిధులను కేటాయించారని వాటిని జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పలువురి జర్నలిస్టులకు అమలు చేసిన కృషిని ఉదహరించారు. ఒక వైపు ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాల కోసం కృషి చేస్తూనే, మరోవైపు జర్నలిస్టుల సంక్షేమానికి కావలసిన ప్రణాళికను అమలు చేస్తున్న ఘనత తెలంగాణ మీడియా అకాడమీకే దక్కిందని స్పష్టం చేశారు. అల్లం నారాయణ సార్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ కరోనా కాలంలో వేలాది మంది జర్నలిస్టులకు అండగా నిలబడిందని వెల్లడించారు..

### ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం

ఈనెల 26న ఉదయం 11 గంటల నుంచి మహాసభలు యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్లో ప్రారంభ%శీ% కానున్నట్లు టియుడబ్ల్యూజే హెచ్ 143 అహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సార్ ప్రారంభించే ఈ సభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, అతిథిగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, హాజరు కానున్నట్లు వారు పేర్కొన్నారు. కాగా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, తెంజు రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ లతో పాటు సంఘ భాధ్యులు హాజరవుతారని చెప్పారు. ఈకార్యక్రమంలో అక్రిడేషన్ కమిటీ మెంబర్ దుడుక రామకృష్ణ, మనతెలంగాణ స్టాఫర్ తిరుపతి నాయక్, మెట్రో బ్యూరో రిపోర్టర్ కందుల శ్రీనివాస్ రావు, సీనియర్ జర్నలిస్టు బూడిద శ్రీవారి, చన్ రాజ్ శేఖర్, వివిధ మండల రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికుల నూతన భవన నిర్మాణ శంకుస్థాపన

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ పట్టణము లోని హౌసింగ్ బోర్డు బైపాస్ వద్ద సుతారి, సెంట్రింగ్, వడ్డెర నూతన భవన నిర్మాణాలకు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తో కలిసి మన గౌరవ ఎమ్మెల్యే శ్రీ నల్లమోతు భాస్కర్ రావు భూమి పూజ చేశారు. కార్యక్రమములో కౌన్సిలర్ మలగం రమేశ్, బంటు రమేశ్, ఉదయ భాస్కర్ నాయకులు పత్తిపాటి నవాబ్, సాధినేని శ్రీనివాస రావు, దుర్గా రావు, అయోధ్య, మెరుగు సంజయ్, సంఘ నాయకులు, సభ్యులు వాసా హరికృష్ణ, ఖాజా, హబీబ్, యాదగిరి, కోడిరెక్క మల్లయ్య, జూకంటి సీతయ్య, లక్ష్మయ్య, దైద సైదులు, కేశవులు, సుధాకర్, రాములు, యల్లయ్య, వల్లాల రవి, షఫీ, జానకిరాములు, కోల వెంకన్న, కోలా శ్రీను, సత్యనారాయణ చారి, వీరయ్య, సోనగంటి చంద్రశేఖర్, పోడేంకి ప్రసాద్, గుంజ రాంబాబు, ఫయాజ్, వెంకన్న, గిరి పాల్గొన్నారు.




# క్రీస్మస్ వేడుకలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 25 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీలో క్రీస్మస్ వేడుకలో పాల్గొని, కానుకలు అందజేసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో కూన స్కైలాబ్,ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, తలకొండ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దేరంగుల శివ,చలిచీమల సతీష్,సుమన్ నాయక్,గుజ్జరిగోపి,శ్యామ్,రాఘవేందర్,జూపల్లి మల్లేష్, కిరణ్, మల్లేష్ యాదవ్,పాస్టర్ ఆనంద్,తదితరులు పాల్గొన్నారు




# క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు స్వీట్స్ పంచిన ఐక్యత ఫౌండేషన్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. యేసు క్రీస్తు ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని.ప్రేమ, దయ ,శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు ప్రజలందరికి సదా ఆచరణీయం అని యేసుక్రీస్తు మహిమలను, మార్గాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ధవకా నాలో రోగులకు, సిబ్బందికి పండ్లు పంపిణి చేశారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు



# కర్మన్ ఘాట్ హనుమాన్ నగర్ కాలనీలో చిరాగ్స్ హెూటల్ రూమ్స్ ప్రారంభోత్సవం

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో కర్మన్ ఘాట్ హనుమాన్ నగర్ కాలనీ నందు చిరాగ్స్ హెూటల్ రూమ్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న –బిజెపి ఎల్బీనగర్ చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి నూతన చిరాగ్స్ హెూటల్ రూమ్స్ ను ప్రారంభించిన వంగ మధుసూదన్ రెడ్డి హెూటల్ మంచి పురోగతి సాధించాలని కోరుకుంటున్నట్లు హెూటల్ యజమానులైనా శ్రీశైలం అనిల్ సందీప్ తెలిపారు అనంతరం హెూటల్ యజమానులు వంగ మధుసూదన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా శాలువా తొ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్ యోగి రాజ్ శ్రీధర్ గౌడ్ వేణు గౌడ్ అమిత్ సుమిత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిన వేడుకలు

### తెలంగాణ రాష్ట్రంలో ఎగిరేది కాషాయ జెండాన

### కెసిఆర్ అహంకారం అతి తొందరలోనే దిగుతుంది

### ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీని వీఆర్ఎస్ ఇచ్చి ఇంటికి పంపిస్తారు



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం లో భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాధర్గుల్ మరియు బాలాజీ నగర్ కందుకూరు మండలాలలో భారతరత్న మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి గొప్పతనాన్ని వివరించారు అటల్ బిహారీ వాజ్పేయి నిరంతరం భారత దేశాన్ని విశ్వ గురువుగా చేయాలనే తపనతో నిరంతరం భారతదేశం కోసం పార్టీ కోసం పడుతూ పని చేశారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మనమందరం కలిసికట్టుగా కష్టపడి మహేశ్వరం నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగిరే విధంగా పనిచేయాలని కోరారు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు బిఆర్ఎస్ పార్టీనీ కూడా తెలంగాణ ప్రజలు బొంద పెట్టడం ఖాయం అని అన్నారు అనంతరం కందుకూరు మండల కేంద్రంలో అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం మరియు హెల్త్ క్యాంపు లో పాల్గొన్నారు ఈకార్యక్రమంలో వివిధ రాష్ట్ర, జిల్లా మండల మోర్చ అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



## బాల్యం నాటి బడే... బాగుండే.

### ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనము

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : చిన్నపుడు పాఠశాలలో చదుకున్న బాల్య మిత్రులతో నాటి బడే బాగుండేది అని పూర్వ విద్యార్థులు అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 2001-2002 పదవ తరగతి పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారు చదువుకున్న పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడారు విద్యార్థులు వారి యొక్క చిన్ననాటి అనుభూతులను గుర్తుచేసుకొని ఉపాధ్యాయులు బోధించిన బోధనతో ఎక్కడో అక్కడ స్థిరపడ్డామని ఉపాధ్యాయులతో పంచుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత చిన్ననాటి మిత్రులం ఒకరినొకరం కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశ్వరి, మల్లప్ప, శ్రీరాములు, చంద్రమౌళి, రమేష్, ముజీబ్, సాజీదా, నాజీని,మోహన్ రావు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### వేడుకలలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఎండి రహీం షరీఫ్

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రంలో క్రిస్మస్ పండగ సందర్భంగా చర్చిలో శుభాకాంక్షలు క్రిస్మస్ సోదరులకు తెలిపి బీఆర్ఎస్ పార్టీ తరపున కేక్ కట్ చేశారు.బి ఆర్ ఎస్ నాయకుడు ఎండి రహీం షరీఫ్,ఫాదర్,లింగస్వామి కి కేక్ తినిపించి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.



## ఎం.ఆర్. ఆర్. కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మించాలి

### మేయర్ ను కలిసి విన్నవించిన కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నవారు మల్లారెడ్డి

వార్త మిర్రర్, బాలాపూర్ : అల్మాస్ గూడ గ్రామం లోని శ్రీసాయి హొమ్స్ పక్కన ఉన్న ఎం ఆర్ ఆర్ కాలనీలోని వివిధ సమస్యల పరిష్కరించాలని కోరుతూ బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగరింత పారిజాత నరసింహా రెడ్డిని ఆమె నివాసంలో కలిసినట్లు బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎం ఆర్ ఆర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నవారు మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలోని అంతర్గత రోడ్లను నిర్మించాలని కోరినట్లు వివరించారు. అంతర్గత రోడ్లు బాగా లేక వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మేయర్ దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. కాలనీలో సిమెంట్ రోడ్లు వేయాలని, కాలనీ వాసుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తగు చర్యలు తీసుకోవాలని మేయర్ పారిజాత నరసింహా రెడ్డిని కాలనీ వాసుల తరపున కాలని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నవారు మల్లారెడ్డి కోరారు. దానికి మేయర్ పారిజాత నరసింహారెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిపాలన పరమైన అనుమతులను తీసుకొని అంతర్గత రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారనినవారు మల్లారెడ్డి తెలిపారు. కమ్యూనిటీ హాల్ సైతం నిర్మించి ఇస్తామని వెల్లడించారన్నారు. ఈ కార్యక్రమంలో నవారు మల్లారెడ్డి తో పాటు కాలనీ వాసులు జగన్నాథం, వెంకట్ రెడ్డి, యాదగిరి, రాజేష్, చారి, శ్రీకర్, రవీందర్, మనోహర్ రెడ్డి తదితర కాలనీ వాసులు ఉన్నారు.



## శ్రీ శివ భక్తి మార్కండేశ్వర స్వామి దేవస్థాన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

చౌటుప్పల్ వార్తా మిర్రర్: స్థానిక శివ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం రోజున నూతన దేవస్థాన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది అధ్యక్షుడిగా గోశిక నరసింహ ఉపాధ్యక్షుడుగా గంజి వెంకటేశం,బడుగు నరసింహ సుజాత,ప్రధాన కార్యదర్శిగా గోశిక భవనఋషి సహాయ కార్యదర్శిగా వనం హరికృష్ణ కోశాధికారిగా సుంచు రాజు సాంస్కృతిక కార్యదర్శిగా గోషిక పూర్ణచందర్ కార్యవర్గ సభ్యులుగా పావని రామకృష్ణ అప్పం జనార్ధన్ రుద్ర యాదగిరి నోముల లత రఘునాథ ఎన్నికల అధికారి బడుగు రాములుచే ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది నూతన దశ కర్తగా గుర్రం పాండురంగం ఎన్నికయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,స్థానిక కౌన్సిలర్ శ్రీధర్ బాబు,దేవాలయ ధర్మకర్తలు బడుగు బలరాములు,చిక్క నరసింహ,గోశిక అంజయ్య, వనం ధనుంజయ,బడుగు శ్రీరాములు,మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాసరెడ్డి, సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,కౌన్సిలర్ బాబా షరీఫ్.ముఖ్య నాయకులు బొంగు జంగయ్య గౌడ్,మునుకుంట్లా సత్యనారాయణ,పస్తం గంగ రాములు,గోశిక పురుషోత్తం, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గంలో నడవాలి

చింతపల్లి,వార్త మిర్రర్ డిసెంబర్ 25 : ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గంలో నడవాలని పాస్టర్ బోయ డేవిడ్, సంఘ పెద్ద కురుమేటి గిరి అన్నారు. చింతపల్లి మండలంలోని వర్గాల గ్రామంలో విశ్వవాణి చర్చ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ క్రీస్తు జనన విధానం ఎంతో మార్గదర్శమని అన్నారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని ఈర్ష ద్వేషం అసూయ లాంటి మనస్తత్వం ఉండకుండా ప్రేమ, దయా, కనికరం, జాలి, లాంటివి ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని, అప్పుడే ప్రతి ఒక్కరూ శాంతి సమాధానం తోటి ఉంటారని, ప్రేమ తో ఎంత పెద్ద సమస్యనైనా జయించవచ్చునని మనశ్శాంతిగా ఉన్నప్పుడే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. అనంతరం పాటలతో ప్రార్థనలతో ఆటపాటలతో కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులు వితంతువులు వికలాంగులకు పండ్లను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కురుమేటి గిరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, బోయ అరుణ్, కిరణ్, అభినయ్, దైవ సేవకురాలు బోయ ప్రేమలత, మంగమ్మ, నతానేలు, బాలగోని శ్రీను చిన్నారి పిల్లలు తదితరులు పాల్గొన్నారు. కుర్మేడు, చింతపల్లి ,కురంపల్లి , గడియాగౌరారం ,మాల్, నసర్లపల్లి, ప్రశాంత్ పురి తండా, మొదల మల్లేపల్లి, క్రిష్టరంపల్లి , గ్రామాలలో యేసు క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా



నిర్వహించారు ఆయా గ్రామాలలో ఉన్నటువంటి బాప్టిస్ట్, విశ్వవాణి, పెంతుకోస్తు, ఇండిపెండెంట్ చర్చిల పాస్టర్ల మరియు సర్పంచుల ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు కేకులు కట్ చేసి ఆటపాటలతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్లు దేవదాసు, పీటర్, యేసు రత్నం, పాస్టర్ల యూనియన్ మండల అధ్యక్షుడు ఎర్ర జగన్, జల్లా నరసింహ, మహేందర్, నతనీయులు, రూపస్, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ నిప్పురవ్వ

### ప్రజా యుద్ధనౌక గద్దర్

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ ఒక నిప్పురవ్వగా యుద్ధం చేసిందని ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్నారు.మండలంలోని సర్వేల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేశారు.అనంతరం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చల్లమల్ల కృష్ణారెడ్డి లతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చరిత్ర గొప్పదని వారి చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలియజేయాలని అన్నారు. చాకలి ఐలమ్మ విగ్రహం సర్వేల్లో పెట్టడం చాలా సంతోషమన్నారు.గ్రామ పంచాయతీకి అదనపు గదులతో పాటు రజక సంఘం భవన ఏర్పాటుకు ఐదు లక్షల చొప్పున మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. త్వరలో గ్రామంలో పూర్తయిన రెండు పడకల ఇళ్ల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రజా యుద్ధనౌక గద్దర్ మాట్లాడుతూ తన ఆటపాటలతో స్థానికులను ఉత్తేజపరిచారు చాకలి ఐలమ్మ వీరత్వాన్ని అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను ప్రాముఖ్యతను ఆటతో ప్రజలకు వివరించారు భారత రాజ్యాంగం ఒక పుస్తకం కాదు ఏడు తరాలకు జ్ఞానం అన్నారు.ఇలాంటి ఐలమ్మ చరిత్రను మరవకూడదన్నారు రానున్న రోజుల్లో ఐలమ్మ చేసిన పోరాటం ప్రజలకు యువతకు కనుమరుగు కాకుండా తెలిసేలా చేయాలని సూచించారు.ప్రతి



ఒక్కరికి చరిత్ర ఉంటుంది అలాంటి వీరుల చరిత్రను ఆధారంగా తీసుకొని ముందుకు మీరంతా సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్,సర్పంచ్ కట్టెల బిక్షపతి, చిలక రాజు లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్, అల్లం దేవి చెరువు సర్పంచ్ సుర్వి యాదయ్య,మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి, టిఆర్ఎస్వి నాయకులు నలపరాజు రమేష్,సర్వేల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నేతన్నల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే..

### నల్లా సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన దాసు సురేశ్ , కన్వీనర్ , - బీసీ రాజ్యాధికార సమితి



నల్లగొండ వార్త మిర్రర్ : ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ చేనేత కార్మికుడు నల్లా సత్యనారాయణ కుటుంబాన్ని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ సహచర నాయకులతో పరామర్శించి కుటుంభ స్థితుగతులను తెలుసుకున్నారు.. తక్షణ సహాయంగా బియ్యం , నిత్యావసర వస్తువులను అందజేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని సురేశ్ ఆరోపించారు. ఎన్నో ఆశలతో తెలంగాణ వస్తే తమ బతుకులు బాగుపడతాయని తలచిన చేనేత వర్గాలను కేసీఆర్ ప్రభుత్వం నయవంచనకు గురి చేసిందన్నారు. రాజకీయాలే తప్ప ప్రజల కష్టాలు పట్టని ప్రభుత్వ అసమర్థత విధానాల వల్లే నేతన్నల ఆత్మహత్యలు నేటికీ కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా వరంగల్లో శంఖు స్థాపన చేసి ఏర్పాటు చేస్తామన్న కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నేటికీ పూర్తి కాకపోవడంతో ఉత్తర తెలంగాణలో నేతన్నలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతూ ఆర్థిక పరిస్థితులు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు దాసు సురేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తేనే ఆత్మహత్యలు ఆగిపోతాయని పదేళ్ల క్రితం పోచంపల్లిలో జోలె పట్టి ప్రగల్భాలు పలికిన కేసీఆర్ నేడు ఎనిమిదేళ్ల తన పాలనలో తెలంగాణలో కొనసాగుతున్న నేతన్నల ఆత్మహత్యలపై స్పందించక పోవడం దారుణమన్నారు. కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీ స్తాడా అన్నట్టు రాష్ట్రంలో చేనేత ఆత్మహత్యలను 8 ఏళ్ల నుండి నివారించలేని ముఖ్యమంత్రి దేశాన్ని ఏ విధంగా ఉద్ధరిస్తాడో తెలియజేయాలని దాసు సురేష్ అన్నారు.నకిలీ చేనేత వస్త్రాలు మార్కెట్లో రాజ్యమేలుతుండగా ఈ అసహజ పోటీ తట్టుకోలేక ,చేనేత కార్మికుడి శ్రమకు తగ్గ ఫలితం అందక, చేనేత వృత్తి లాభ సాటిగా లేక తమ పనికి సరైన గిట్టుబాటు ధర రాకపోవడంతో నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వానికి ప్రస్తుతం కొనసాగుతున్న నకిలీ దందా గురించి తెలిసినా దళారులు , కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కమీషన్లకు కక్కుర్తి పడి చేతి వృత్తులపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతూ నేతన్నల ప్రాణాలను బలి తీసుకుంటున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత భీమాను కేవలం 60 ఏళ్ల వరకే పరిమితం చేయడంతో అనేక మంది ఈ పథకాన్ని అందుకోలేక పోతున్నారన్నారు.. ఇటీవలే ఇద్దరు కూతుర్ల వివాహం చేసిన తర్వాత సత్యనారాయణ కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని, బాధిత కుటుంబానికి సహాయం చేయదలచిన దయార్ద్ర హృదయులు నల్లా సత్యనారాయణ , అకౌంట్ నంబర్ 251610100038152 ఐఎఫ్ఎస్సి కోడ్ : యు బి ఐ ఎన్ 0825166 యూనియన్ బ్యాంక్,ఇల్లందు. నకు విరివిగా సహాయాన్ని అందించి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని పూర్తిస్థాయిలో ఆదుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబ సభ్యులకు ఒక ఉద్యోగం ,సొంత ఇంటిని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని దాసు సురేశ్ డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, బేతి రమేష్, బైరి శ్రీనివాస్, మంచే వెంకటేశ్వర్లు, వడిచెర్ల నాగరాజు, కొంగ రతన్, కొంగ భద్రయ్య, శంఖపెల్లి రాజయ్య, బాధిత కుటుంబం నల్ల వినోద,కుమారుడు నల్ల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఎం.ఆర్.ఆర్.కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మించాలి

### మేయర్ ను కలిసి విన్నవించిన కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నవారు మల్లారెడ్డి

వార్త మిర్రర్, బాలాపూర్ : అల్మాస్ గూడ గ్రామం లోని శ్రీసాయి హొమ్స్ పక్కన ఉన్న ఎం ఆర్ ఆర్ కాలనీలోని వివిధ సమస్యల పరిష్కరించాలని కోరుతూ బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగరింత పారిజాత నరసింహా రెడ్డిని ఆమె నివాసంలో కలిసినట్లు బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎం ఆర్ ఆర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నవారు మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ లోని అంతర్గత రోడ్లను నిర్మించాలని కోరినట్లు వివరించారు. అంతర్గత రోడ్లు బాగా లేక వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మేయర్ దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. కాలనీలో సిమెంట్ రోడ్లు వేయాలని, కాలనీ వాసుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తగు చర్యలు తీసుకోవాలని మేయర్ పారిజాత నరసింహా రెడ్డిని కాలనీ వాసుల తరపున కాలని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నవారు మల్లారెడ్డి కోరారు. దానికి మేయర్ పారిజాత నరసింహారెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిపాలన పరమైన అనుమతు



లను తీసుకొని అంతర్గత రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారనినవారు మల్లారెడ్డి తెలిపారు. కమ్యూనిటీ హాల్ సైతం నిర్మించి ఇస్తామని వెల్లడించారన్నారు. ఈ కార్యక్రమంలో నవారు మల్లారెడ్డితోపాటు కాలనీ వాసులు జగన్నాథం, వెంకట్ రెడ్డి, యాదగిరి, రాజేష్, చారి, శ్రీకర్, రవీందర్, మనోహర్ రెడ్డి తదితర కాలనీ వాసులు ఉన్నారు.

# యాదగిరిగుట్టలో భక్తుల కిటకిట



యాదాద్రి బీయాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి దివ్యక్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వరుస సెలవులు రావడంతో స్వామివారిని దర్శించు కొనేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో దేవాలయ ప్రాంగణం, మాడ వీధులు, ప్రసాద విక్రయశాల, పుష్కరిణి ప్రాంతాలు భక్తులతో నిండిపోయాయి. క్యూలైన్లు, క్యూ కాంప్లెక్స్ కిక్కిరిశాయి. ధర్మ దర్శనానికి 4 గంటలు, వీఐపీ దర్శనానికి 3 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. 44 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, ఖజానాకు రూ.64,50,178 ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో గీత తెలిపారు.



# ఫార్మసీ వరల్డ్‌గా భారత్'

ఫార్మసీ వరల్డ్‌గా భారత్ గుర్తింపుపొందిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తక్కువ ధరకే ప్రపంచ ప్రమాణాలకు లోబడి ఔషధాలు ఇక్కడ తయారవుతున్నాయన్నారు.ఆఫ్రికాలో వినియోగిస్తున్న జనరల్ మెడిసిన్‌లో 50 శాతం ఇక్కడి నుంచి ఎగుమతవుతున్నయేనని, అలాగే 40 శాతం అమెరికాకు, బ్రిటన్ దేశాలకు 25 శాతం అవుతున్నాయని 35వ వార్షిక సదస్సులో మంత్రి పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ఉత్పత్తి అవుతున్న వ్యాక్సిన్లలో భారత్ 60 శాతం ప్రొడ్యూస్ చేస్తున్నదని మంత్రి చెప్పారు. కరోనా వైరస్‌ను నియంత్రించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని, ముఖ్యంగా వ్యాక్సినేషన్ ప్రక్రియ మరింత వేగవంతం అవుతున్నదన్నారు. మెడికల్ టూరిజం శరవేగంగా దూసుకుపోతున్నదన్నారు.



# సీబీఐ కస్టడీలోనే చందా కొచ్చర్

ఐసీఐసీఐ బ్యాంక్ కుంభకోణంలో అరస్టైన బ్యాంక్ మాజీ సీఈవో చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌లను ఈ నెల 26 వరకు సీబీఐ కస్టడికి అప్పగించింది ప్రత్యేక కోర్టు. మోసం, రుణాల మంజూరులో అవకతవకలకు పాల్పడినందుకుగాను శుక్రవారం వీరిద్దరిని కస్టడిలోకి తీసుకున్న విషయం తెలిసిందే. వీడియోకాన్ గ్రూపునకు సంబంధించిన కంపెనీలకు రుణాల జారీలో అవకతవకలకు పాల్పడినట్లు సీబీఐ గుర్తించింది.ఈ రుణాల జారీపై శుక్రవారం మరోసారి ప్రశ్నించిన సీబీఐ..అనంతరం అదుపులోకి తీసుకున్నది. విచారణలో ఆమె సహకరించకపోకపోవడంతోనే అరెస్ట్ చేసినట్లు సీబీఐ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో చందా కొచ్చర్‌తో ఆమె భర్త దీపక్ కొచ్చర్, వీడియోకాన్ గ్రూపు అధినేత వేణుగోపాల్ ధూత్‌లతోపాటు న్యూపవర్ రెన్యూవబుల్, సుప్రీం ఎనర్జీలపై ఐపీసీ సెక్షన్ కింద ఎఫ్ఐఆర్‌ను దాఖలు చేసింది. ఆర్థిక సామర్థ్యం లేని ధూత్‌కు చెందిన పలు సంస్థలకు రూ.3,250 కోట్ల రుణాల మంజూరు చేసినట్లు సీబీఐ ఆరోపిస్తున్నది.

## 9వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి.. 34 ఏళ్ల రికార్డు బ్రేక్ చేసిన అశ్విన్




రెండో టెస్టులో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించిన రవిచంద్రన్ అశ్విన్‌పై మాజీ క్రికెటర్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. రెండో ఇన్నింగ్స్‌లో అతను 42 పరుగులతో అజేయంగా నిలిచాడు. దాంతో 9వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా అశ్విన్ రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు వెస్టిండీస్ క్రికెటర్ విన్స్‌టన్ బెంజమిన్ పేరిట ఉంది. 1808లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 40 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచి జట్టును గెలిపించాడు. మొదట బౌలింగ్‌లో 6 వికెట్లు తీసిన అశ్విన్ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ అదరగొట్టాడు. శ్రేయాస్ అయ్యర్‌తో 71 పరుగులు జోడించి జట్టుని గెలిపించాడు. దాంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ రెండో స్థానానికి ఎగబాకింది. ప్రస్తుతం టీమిండియా 99 పాయింట్లతో ఉంది. ఆస్ట్రేలియా 120 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది.ఈ మ్యాచ్‌లో అశ్విన్-అయ్యర్ జోడీ భారత జట్టు తరపున 8వ వికెట్‌కు రెండో అత్యధిక భాగస్వామ్యం నమోదు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో ఈ జంట 71 పరుగులు చేసింది. అమర్ సింగ్, లాల్ సింగ్ జోడీ మొదటి స్థానంలో ఉంది. వీళ్లు 1932లో ఇంగ్లండ్‌తో లార్డ్స్ మైదానంలో 8వ వికెట్‌కు 74 పరుగులు జోడించారు. మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ %--% ఎల్ శివరామకృష్ణన్ జోడీ మూడో స్థానంలో ఉంది. వీళ్లిద్దరూ 1985లో శ్రీలంకతో కొలంబోలో జరిగిన టెస్టులో 70 రన్స్ చేశారు.

### ఇంటివాడైన పాకిస్థాన్ బౌలర్.. మోడల్‌ను పెళ్లాడిన హ్యారిస్ రౌఫ్



పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ హ్యారిస్ రౌఫ్ శనివారం ఓ ఇంటివాడయ్యాడు. ముజ్నా మసూద్ మాలిక్ అనే పాక్ మోడల్‌ను అతను టర్కీ రాజధాని ఇస్థాంబుల్‌లో పెళ్లి చేసుకున్నాడు. అత్యంత సన్నిహితుల సమక్షంలో హ్యారిస్, ముజ్నాల వివాహ వేడుక జరిగింది. వీళ్ల పెళ్లికి పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ ఆఫ్రీది, పాక్ మాజీ ఆల్‌రౌండర్, ప్రస్తుత సెలక్టర్ షాహద్ ఆఫ్రీది హాజరయ్యారు. హ్యారిస్, ముజ్నా ఇద్దరూ క్లాస్‌మేట్స్. ఈమధ్యే ముజ్నా, హ్యారిస్ వీడియో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దాంతో, వీళ్లిద్దరూ పెళ్లి చేసుకోనున్నారనే వార్తలు వినిపించాయి. కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట పెళ్లితో తమ బంధాన్ని మరోమెట్టు ఎక్కించారు. వీళ్ల పెళ్లి ఫొటోలను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. ఈ కొత్త జంటను మేడ్ ఫర్ ఈచ్ అదర్ అంటూ పాక్ క్రికెటర్లు, ఫ్యాన్స్ అభినందిస్తున్నారు. ముజ్నా ఈమధ్యే ఇస్థాంబుల్‌లో డిగ్రీ పూర్తి చేసింది.29 ఏళ్ల హ్యారిస్ ఇదే నెలలో టెస్టు క్రికెట్‌లో అరంగ్రేటం చేశాడు. ఇప్పటివరకూ అతను 57 టీ 20లు, 15 వన్డేలు, ఒక టెస్టు మ్యాచ్ ఆడాడు. టీ 20 వరల్డ్ కప్ డెత్ ఓవర్లలో హ్యారిస్ అదిరిపోయే ప్రదర్శన చేశాడు. పాకిస్థాన్ ఫైనల్ చేరడంతో అతని పాత్ర ఉంది. ఫైనల్లో అతను 23 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశాడు. అంతకుముందు భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ హ్యారిస్ వేసిన 18 ఓవర్‌లో చివరి రెండు బంతుల్లో కళ్లు చెదిరే సిక్సర్లు బాది జట్టుని గెలిపించాడు. ఈ మ్యాచ్‌లో ఇండియా నాలుగు వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది.

# పది రూపాయలతో మొదలుపెట్టి పదివేల కోట్లు సంపాదించిండు



గొప్పవాళ్ల జీవితాల్లో అందరికీ తెలిసిన విజయాలు, కొందరికి తెలిసిన పరాజయాలే ఎక్కువ. కానీ, సాధారణ సినిమాపై డాక్యుమెంటరీలు, జీవిత చరిత్రలు పైచేయి సాధిస్తున్న వేళ.. 'ప్రహ్లాద్' ఓ ప్రయోగంలా వచ్చింది. ఇది జీవిత చరిత్రే అయినా జీవితం మొత్తాన్నీ చూపించాలన్న పిచ్చిప్రయత్నం ఎక్కడా కనిపించదు. ఎమోషన్స్‌ను పండించడానికి పనికట్టుకుని ట్రాజెడీని భూతద్దంలో చూపలేదు. ఫినొలెక్స్ వ్యవస్థాపకుడు ప్రహ్లాద్ పి. ఛాబ్రియా జీవితంలోని ఒక ఘట్టాన్ని మాత్రమే కళ్లకు కట్టేందుకు ప్రయత్నించాడు దర్శకుడు శయన్ ముఖర్జీ . ఏకంగా గుండెల్నే తడిమింది ఆ అధ్యాయం.ఫినొలెక్స్.. వేలకోట్ల విలువైన పరిశ్రమ. అంతపెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన ప్రహ్లాద్ పి. ఛాబ్రియా కెరీర్ పది రూపాయల నోటుతో మొదలైంది. అతని వెనుక తాతలూ తండ్రులూ లేరు. అతని డీఎన్ఏలో వ్యాపార పదార్థమూ లేదు. అవిభక్త భారతంలోని.. కరాచీలో అమ్మ ఉండేది. నాన్న చిన్నప్పుడే మరణించాడు. దుర్భర దారిద్ర్యం. జేబులో పది రూపాయలు మాత్రమే ఉన్నా, మెదడులో మాత్రం లక్షల విలువైన ఆలోచనలు. ఎలాగైనా సరే.. బతకాలన్న పట్టుదల తప్పిస్తే, జీవితం పట్ల పెద్దగా ఆశలూ లేవు. ఆ లక్ష్యంతోనే.. పద్నాలుగేండ్ల వయసులో సొంతూరి నుంచి రైలులో బయల్దేరాడు ప్రహ్లాద్. ఆ ప్రయాణం ఇతివృత్తంగా తీసిన 'ప్రహ్లాద్' షార్ట్ ఫిల్మ్.. ప్రహ్లాద్ వ్యక్తిత్వాన్ని చాటి చెప్పింది.అది స్వాతంత్ర్యోద్యమ కాలం. ఆకలి నుంచి విముక్తిని కోరుతూ భారత వాణిజ్య రాజధానికి ప్రయాణమయ్యాడు ప్రహ్లాద్. అమృత్‌సర్ జంక్షన్‌లో రైలెక్కాడు. అతని జేబులో పది రూపాయలు ఉన్నాయి. ఆ నోటే ప్రహ్లాద్ గుండె ధైర్యం. అంతలోనే పచ్చజెండా ఊగింది. రైలు కదిలింది. తోటి ప్రయాణికులు ఆయనతో ప్రేమగా మాట్లాడారు. పక్కనే కూర్చున్న మరాఠీ మహిళ మాటలు కలిపింది. ఎదురు సీట్లోని పెద్దమనిషి తన కుమార్తెను ముంబైలో డాక్టర్‌కు చూపించడానికి తీసుకువెళ్తున్నానని చెప్పాడు. ఓ నిరుద్యోగి వ్యథనూ ఓపిగ్గా విన్నాడు ప్రహ్లాద్. ఆ నిరాశావాది మాటల్ని నమ్మితే వెనుదిరగాల్సిందే. కానీ ప్రహ్లాద్ ఆ ప్రభావానికి లొంగలేదు. పది రూపాయలతో ప్రపంచాన్ని గెలవాలనే సంకల్పాన్ని వదిలిపెట్టుకోలేదు. ఎక్కడా రాజీపడలేదు.చుకుబుకుల జోలపాట మధ్య బోగీలోని ప్రయాణికులంతా నిద్రపోయారు. వారితోపాటు ప్రహ్లాద్ కూడా. అంతలోనే తెల్లవారి పోయింది. తినడానికి ఏదో ఒకటి కొనుక్కుంటున్నారు చాలామంది. ప్రహ్లాద్‌కు కూడా ఏదో ఒకటి తినాలనిపించింది. జేబులో చేయిపెడితే.. పది రూపాయలు లేవు. భయపడ్డాడు. ఏడ్చాడు. తన గోడు టికెట్ కలెక్టర్‌తో చెప్పుకొన్నాడు. చివరికి పోలీస్ స్టేషన్ దాకా వెళ్లింది వ్యవహారం. ఆ పది రూపాయలే అతని బలం. ధైర్యం. మరొకరైతే.. నోటుతోపాటు బతుకు మీద నమ్మకాన్నీ కోల్పోయే వారు. ప్రహ్లాద్ స్వభావం వేరు. ఓ సహ ప్రయాణికుడు తన డబ్బును కొట్టేశాడని ప్రహ్లాద్‌కు అర్థమైపోయింది. ఆ విషయాన్ని పోలీసులకు కూడా చెప్పాడు. 'ఏమిటి సాక్ష్యం' అడిగాడు హస్తలాఘవం ప్రదర్శించిన వ్యక్తి. 'నా పది రూపాయల నోటు నంబరెంతో చెబుతాను.చెక్ చేసుకోండి. తేడా ఉంటే.. ఆ పైసలునాకొద్దు' అంటూ పొల్లుపోకుండా చెప్పేశాడు. ఒక్క అంకె కూడా అటూ ఇటూ కాలేదు. తన నోటు తన చేతికొచ్చింది. ఆ తర్వాత, జీవనాధారం కోసం ఓ బట్టల దుకాణంలో చేరాడు. అనేక అవరోధాలను అధిగమించి.. ఫినొలెక్స్ వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమను స్థాపించాడు. వ్యవసాయ రంగానికి తనవంతు సాయం చేశాడు. హోప్ ఫౌండేషన్ ద్వారా పేదలకు సాయం అందించాడు.సాజ్ అగర్వాల్ రాసిన ప్రహ్లాద్ పి. ఛాబ్రియా జీవిత చరిత్ర 'దేర్ ఈజ్ నో సచ్ థింగ్.. యాజ్ ఎ సెల్ఫ్ మేడ్ మ్యాన్' ఆధారంగా 'ప్రహ్లాద్' లఘు చిత్రానికి ప్రాణంపోశారు. నిర్మాణ సమయంలో శుభాంగ్ మోషన్ పిక్చర్స్‌కు ఫినొలెక్స్ కంపెనీ ఆర్థిక సహాయం అందించింది. ఈ షార్ట్ ఫిల్మ్ విడుదలైన కొద్ది నెలలకే అనేక అంతర్జాతీయ చిత్రోత్సవ వేదికలపై ప్రశంసలందుకుంది. 'లాఖోం మే ఏక్' ఫేమ్ రిత్విక్ సాహొూర్ ప్రహ్లాద్ పాత్రలో నటించాడు. అబిద్ షమీమ్, అన్నపూర్ణ సోని, చిన్మయ్ దాస్ ఇతర పాత్రల్లో నటించారు. ఈ షార్ట్ ఫిల్మ్ పరాగ్వే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, లండన్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఫెస్టివల్, మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికై అనేక అవార్డులు గెలుచుకుంది.

# ఇంటి నిర్మాణం.. స్థలం కొనుగోలుకూ లోన్.. అన్ని అంశాలు చెక్ చేశాకే



ప్రతి ఒక్కరికి సొంతిల్లు కట్టుకోవాలని.. అలా వీలుకాకపోతే అపార్ట్‌మెంట్ ఫ్లాట్ కొనుక్కోవాలని ఉంటుంది. ఇల్లు నిర్మించుకోవాలని భావించేవారు తొలుత అందుకు అవసరమైన ప్లాట్ (స్థలం) కొనుక్కోవాలి. అలా ప్లాట్ కొనుక్కోవడానికి కూడా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రుణాలిస్తూ ఉంటాయి. ఫ్లాట్ ఉన్న స్థలం, రుణ గ్రహీత సిబిల్ స్కోర్, వార్షిక ఆదాయం, ఇప్పటికే తీసుకున్న రుణాలపై ఈఎంఐ చెల్లింపు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని బ్యాంకులు రుణాలిస్తాయి.ఇల్లు నిర్మిస్తామంటేనే ప్లాట్ లోన్ సాధారణంగా ప్లాట్ విలువలో 80 శాతం వరకు స్థలం కొనుగోలుకు లోన్ ఇస్తాయి. ఈ రుణ నిబంధనలు బ్యాంకుల వారీగా వేర్వేరుగా ఉంటాయి. కొన్ని బ్యాంకులు వీటినే హోం లోన్ కింద పరిగణిస్తే.. మరికొన్ని బ్యాంకులు తప్పనిసరిగా ఇల్లు నిర్మిస్తామంటేనే లోన్ శాంక్షన్ చేస్తుంటాయి.ప్లాట్ రుణం మంజూరుకు ఇవీ రూల్స్‌కొందరు తక్కువ వడ్డీకి వచ్చే రుణంపై ప్లాట్ కొని, కొన్నాళ్లకు లాభానికి అమ్మేసి బ్యాంకు రుణం తీర్చేస్తుంటారు. ఇలా చేయడం నిబంధనలకు వ్యతిరేకంగా. దేశంలో ప్రతి ఒక్కరికీ సొంతింటి వసతి కల్పించడానికి కేంద్రం, ఆర్బీఐ హోంలోన్ (ప్లాట్ లేదా రియాల్టీ రుణం మంజూరు చేయడానికి బ్యాంకులకు అనుమతి ఇచ్చాయి. కానీ, కొందరు స్వలాభం కోసం తక్కువ వడ్డీకి వచ్చే బ్యాంకు రుణాలను వాడుకోవడం చట్ట వ్యతిరేకం అని నిపుణులు అంటున్నారు.వీరికే ప్లాట్ రుణాలువేతన జీవులు, స్వయం ఉపాధి పొందుతున్న వారికే బ్యాంకులు.. ప్లాట్ రుణాలిస్తుంటాయి. ఇవి రిస్కుతో కూడుకున్న లోన్లు. ప్లాట్ కొన్న కొన్నాళ్ల తర్వాత బ్యాంకుకు సమాచారం ఇవ్వకుండానే నకిలీ పత్రాలను తయారీ చేసి ఆ స్థలాలు విక్రయిస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అందువల్లే ప్లాట్ కం ఇంటి రుణం మంజూరు విషయంలో బ్యాంకులు చాలా అలర్ట్‌గా ఉంటాయి. అన్ని రకాలుగా ధ్రువీకరించుకున్నాకే బ్యాంకులు.. ఈ ప్లాట్ లోన్ ఇస్తాయి. భూమి టైటిల్ డీడ్, సేల్, నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తదితర పత్రాలు పరిశీలిస్తాయి.అన్నీ పరిశీలించాకే ప్లాట్ రుణం గరిష్టంగా 80 శాతం రుణం ఇచ్చే బ్యాంకులు పలు అంశాలు పరిగణనలోకి తీసుకుంటాయి. రుణ గ్రహీతలు నెలవారీగా ఎంత మొత్తం ఈఎంఐ చెల్లించగల సామర్థ్యం కలిగి ఉన్నారు.. ఇప్పటివరకు ఉన్న రుణాలేంటి? క్రెడిట్ చరిత్ర, వారి వార్షికాదాయం, తదితర అంశాలనూ పరిశీలిస్తాయి. సేల్ డీడ్‌లో పేర్కొన్న ధరనే బ్యాంకులు ప్లాట్ ధరగా నిర్ణయిస్తాయి. సేల్ డీడ్‌లో పేర్కొన్న ధర కంటే మార్కెట్ ధర కొన్ని రెట్లు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. బ్యాంకులు తమ సొంత అధీకృత సంస్థల ద్వారా కూడా ప్లాట్ విలువ ఖరారు చేస్తుంటాయి.ప్లాట్ రుణానికి హోంలోన్ వడ్డీ ప్లాట్ రుణానికి కూడా ఇంటి లోన్ వడ్డీరేట్లను వర్తింప జేస్తాయి బ్యాంకులు. ఇల్లు కట్టుకుంటారన్న నమ్మకంతోనే తక్కువ వడ్డీకే ఇండ్ల రుణాలిస్తాయి. ఇంటి నిర్మాణానికి బ్యాంకులు కొంత గడువు పెడతాయి. సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేసి, పత్రాలు సమర్పిస్తేనే తక్కువ వడ్డీరేటు అమలవుతుంది. లేదంటే సాధారణ రుణం కింద మార్చేసి వడ్డీ రేటు పెంచేయడంతోపాటు ఆ వడ్డీ రేటు రుణం తీసుకున్నప్పటి నుంచి వర్తింపజేస్తాయి.కొన్ని బ్యాంకుల్లోనే ప్లాట్ కొనుగోలు లోన్‌కొనుగోలు చేసిన ప్లాట్ మధ్యలో విక్రయించడానికి బ్యాంకులు అనుమతించవు. కొన్ని బ్యాంకులు మాత్రం ప్లాట్ కొనుగోలుకు మాత్రమే అనే రూల్ కింద రుణం ఇస్తాయి. అది రుణం మంజూరు చేసే బ్యాంకు, రుణ గ్రహీత మధ్య కుదిరిన అగ్రిమెంట్ ఆధారంగా మధ్యలో విక్రయానికి వీలవుతుంది. అలా కాకుండా సాధారణంగా ప్లాట్ కొనుగోలు చేస్తే ఇల్లు కట్టుకోవాల్సిందే.హామీగా బ్యాంకుల వద్ద సేల్ డీడ్ పత్రాలు అయినా కొందరు వ్యక్తులు.. బ్యాంకు అధికారుల కండ్లు గప్పి.. సదరు ప్లాట్లు విక్రయించేస్తున్నారు. దీన్ని అడ్డుకోవడానికి సేల్ డీడ్ పత్రాలను బ్యాంకులు తమ వద్ద హామీ (గ్యారంటీ)గా పెట్టుకుంటాయి. సేల్ డీడ్ లేకుండా సదరు స్థలం విక్రయించడానికి వీలు కాదు. అలా కాకుండా నకిలీ పత్రాలతో విక్రయిస్తే.. చట్టరీత్యా బ్యాంకులు చర్య తీసుకోవచ్చునని ఆర్థికవేత్తలు, నిపుణులు చెబుతున్నారు. కనుక ఇల్లు కట్టుకోవాలనుకుంటే మాత్రమే స్థలం కొనుగోలుకు రుణం తీసుకోవాలని చెబుతున్నారు.

# 20 ఏండ్లలో ధనిక భారత్: ఆర్బీఐ మాజీ గవర్నర్ రంగరాజన్



భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధిచెందాలన్న విధాన నిర్ణేతల ఆకాంక్షలు వాస్తవరూపం దాల్చినా, తలసరి ఆదాయం 3,472 డాలర్లకు (దాదాపు రూ.2.80 లక్షలు) చేరుతుందని, అయినా భారత్‌ను మధ్యాదాయ దేశంగానే గుర్తిస్తారని రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్, ఆర్థిక వేత్త సీ రంగరాజన్ చెప్పారు. అక్కడ్నుంచి ఉన్నత మధ్యాదాయ దేశంగా ఎదగాలంటే మరో రెండేండ్లు పడుతుందని, అటుతర్వాత కనీసం 13,205 డాలర్ల (దాదాపు రూ. 11 లక్షలు) తలసరి ఆదాయంతో అభివృద్ధిచెందిన ధనిక దేశంగా ఆవిర్భవించడానికి రెండు దశాబ్దాలకుపైగా సమయం పడుతుందని వివరించారు. శనివారం హైదరాబాద్‌లోని ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ 12వ స్నాతకోత్సవంలో రంగరాజన్ ప్రసంగిస్తూ 8-9 శాతం వార్షిక వృద్ధి సాధిస్తేనే అభివృద్ధిచెందిన దేశంగా భారత్ రూపొందుతుందన్నారు.జీడీపీ పరిమాణం దృష్ట్యా ప్రపంచంలో ఇప్పుడు భారత్ ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థ అయినప్పటికీ, తలసరి ఆదాయంతో పోల్చిచూస్తే ఐఎంఎఫ్ గణాంకాల ప్రకారం 197 దేశాల్లో ఇండియా ర్యాంక్ 142గా ఉందని రంగరాజన్ తెలిపారు. 'ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును పెంచడంపైనే విధాన నిర్ణేతలు తక్షణం దృష్టిసారించాలి. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించాలన్న ఆకాంక్ష మంచి స్వల్పకాలిక లక్ష్యమే' అని ఆయన వ్యాఖ్యానించారు. అయినప్పటికీ ఈ లక్ష్యాన్ని సాధించాలంటే వార్షికంగా 9 శాతం వృద్ధిని కనపరిస్తే కనీసం ఐదేండ్లు పడుతుందని, అప్పటికీ భారత్ తలసరి ఆదాయం 3,472 డాలర్లు మాత్రమే ఉంటుందని, దీంతో మధ్యాదాయ దేశంగా మనల్ని వర్గీకరిస్తారన్నారు. కేంద్ర ఆర్థిక సలహా మండలి మాజీ ఛైర్మన్ అయిన రంగరాజన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 'ధనికదేశం కావడానికి మనం చాలా దూరం ప్రయాణించాలి. ఇది సాధించడానికి మనం వేగంగా పరుగుతీయాల్సిన అవసరం ఉంది' అంటూ ఉద్బోధించారు. కొవిడ్-19, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం పరిణామాల నేపథ్యంలో భవిష్యత్ ఆర్థికాభివృద్ధికి భారత్ ఒక స్పష్టమైన బాటను నిర్దేశించుకోవాలని సూచించారు. తొలుత వృద్ధి రేటును 7 శాతానికి పెంచుకుని, అటుపై 8 నుంచి 9 శాతానికి చేర్చుకోవాలన్నారు. ఇంతటి అధిక వృద్ధిని వరుసగా ఆరేడు ఏండ్లు సాధించగలిగే సత్తా భారత్‌కు ఉందని గతంలో నిరూపితమయ్యిందని గుర్తుచేశారు.

## ఐటీ శాఖ హెచ్చరిక.. తక్షణం పాన్-ఆధార్ అనుసంధానించండి.. లేదంటే




ఆధార్ కార్డుతో పాన్ కార్డ్‌ను అనుసంధానం చేయని పన్ను చెల్లింపు దారులకు ఆదాయం పన్ను (ఐటీ) శాఖ హెచ్చరికలు జారీచేసింది. ఆదాయం పన్నుశాఖ ఈ-ఫైలింగ్ వెబ్‌సైట్‌లో తాజా అప్‌డేట్‌లో%--%2017 మే 11న జారీ చేసిన నోటిఫికేషన్ 37/2017 ప్రకారం మినహాయింపు లేని పాన్ కార్డు దారుల్లో ఆధార్‌తో అనుసంధానించని వారంతా తక్షణం లింక్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అనుసంధానం చేయని పాన్ కార్డులు ఇన్‌ఆపరేటివ్‌గా మారతాయని పేర్కొంది.పాన్‌కార్డుతో ఆధార్ అనుసంధానానికి చివరి తేదీ 2023 మార్చి 31. ట్విట్టర్ అధికారిక ఖాతాలోనే ఇదే హెచ్చరికలు జారీ చేసింది. ఇన్‌కం టాక్స్ యాక్ట్-1961 ప్రకారం పాన్ కార్డు దారులంతా ఆధార్ కార్డును అనుసంధానించాల్సిందేనని ఐటీ డిపార్ట్‌మెంట్ ట్విట్టర్ హ్యాండిల్ స్పష్టం చేసింది.2023 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అన్ లింక్డ్ పాన్ కార్డ్ ఇన్ ఆపరేటివ్‌గా మారుతుంది. గడువు రోజురోజుకు దగ్గర పడుతున్నది. ఆలస్యం చేయొద్దు. ఈ రోజే లింక్ చేయండంటూ ఐటీ విభాగం ట్వీట్ చేసింది. ఇప్పుడు పాన్‌కార్డుతో ఆధార్ అనుసంధానానికి రూ.1000 జరిమాన చెల్లించాల్సి ఉంటుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038